# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 29 ఫిబ్రవరి 2024


## కాంగ్రెస్ రైతు మిత్రపార్టీ : తులసిరెడ్డి



వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

కాంగ్రెస్ రైతుమిత్ర పార్టీ కాగా.. బీజేపీ, వైకాపా, టీడీపీలు రైతుదుష్మన్ పార్టీలని రాజ్యసభ మాజీసభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. బుధవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకుని 2008లోనే కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రూ.70వేల కోట్లు వ్యవసాయ రుణాలను దేశవ్యాప్తంగా, రూ.12వేల కోట్ల రుణాలను సమైక్యాంధ్ర ప్రదేశ్‌లో మాఫీ చేసిందన్నారు. సాగునీటి రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎక్కువ బడ్జెట్ కేటాయించి ఖర్చు పెట్టేవన్నారు. విత్తన సబ్సిడీ, ఎరువుల సబ్సిడీ, పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ, పంటలకు గిట్టు బాటు ధరలు, బిందు, తుంపర సేద్యం పరికరాలు, సున్నావడ్డీ, పావలావడ్డీ రుణాలు, ఉచిత విద్యుత్తు సరఫరా, రైతు అనుకూల విధానాల ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండుగ చేసిం దన్నా రు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులను రెండవ శ్రేణి పౌరులుగా చూస్తోం దన్నారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత అడుగుతున్న రైతులపై కాల్పులు జరిపించడంతో శుభకరణ్‌సింగ్ అనే రైతు పోలీసుల కాల్పుల్లో చనిపోయారన్నారు. కాబట్టి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో రైతు వ్యతిరేక బీజేపీ, వైఎస్ఆర్‌సీపీ, టీడీపీలనే ఓడించి, రైతుమిత్ర అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాల్సిన చారిత్రక ఆవశ్యకత రైతులపై ఉందని తులసిరెడ్డి అన్నారు.

## ఉపాధి పనులు పరిశీలించిన ఎంపీడీవో

కలికిరి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని టి.సంద్రవారిపల్లె పంచాయతీలో జరుగుతున్న ఉపాధి పను లను బుధవారం ఎంపీడీవో రామ కృష్ణ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పనులకు సంబంధించిన కొలతలను తనిఖీ చేశారు. ఉపాధి పనుల వద్ద కూలీలకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. చేసిన పనులకు కొలతల ప్రకారం బిల్లులు అందుతున్నాయా లేదా అని కూలీలను అడిగి తెలుసుకున్నారు. తమ పంచాయతీలో ఉపాధి సిబ్బంది తమకు అడిగిన వెంటనే పనులు కల్పిస్తున్నారని కూలీలు ఎంపీడీవో కు తెలిపారు. అనంతరం మునోళ్లపల్లె పంచాయతీ సచివాలయాన్ని ఎంపీడీవో తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది హాజరుపై ఆరా తీసి రిజిస్టరు పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయ పాలన పాటించాలని, ప్రజలకు అందుబాటులో ఉండి సంక్షేమ పథకాలు అందేలా చూడాల్సిన బాధ్యత సచివాలయ సిబ్బందిదే అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం ఏపీవో సుజాత, ఉపాధి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కనుమరుగవుతోన్న

# జానపద కళలు



కొనసాగితే మన పూర్వీకుల సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలను మనం శాశ్వితంగా కోల్పోయే ప్రమాదముంది. జానపద కళారూపాలకు ఖర్చు తక్కువగా ఉన్నప్పటికి వీటిని ప్రదర్శించడం అంత సులువు కాదు. అయితే ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాలకు ఖర్చు తక్కువగా ఉన్నప్పటికీ వీటిని ప్రదర్శించడం అంత సులువు కాదు. అయితే ఇప్పటికి గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళారూపాలకు అగ్రస్థానం ఉంది. జానపద, పౌరాణిక కళారూపాలకు ఆదరణ ఉన్నప్పటికి పోషకులు లేక అవి కనుమరుగయ్యే స్థితికి రావడం. గమనార్హం. సమాజంతో రాజకీయ, సాంఘీక పరంగా మార్పులు, వచ్చినా ఈ కళారూపాలు నేటికి చెక్కు చెదరలేదు. అడపాతడపా ఆంజనేయ స్వామి, శ్రీరాములు, శ్రీకృష్ణుడు వేషధారణలతో పాటు జాతీయ నాయకులైన మహాత్మాగాంధీ, నెహ్రూ, సుభాష్ చంద్రబోస్ తదితర నాయకుల వేషధారణలతో మన కళాకారులు వచ్చి పొట్టకూటి కోసం బిక్షం అడుక్కునే పరిస్థితుల్లో ఉన్నారంటే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. గతంలో యక్షగాన ప్రదర్శనలు, పగటి వేషాలు, వీధి నాటకాలు, తోలుబొమ్మలాటలు, బుర్రకథ, హరికథ, మన పురాతన జానపద పౌరాణిక కళారూపాలకు నిదర్శనంగా అక్కడక్కడా జరుగుతున్నాయి. యక్షగాన ప్రదర్శనలు, వీధి నాటకాలు, తోలుబొమ్మలాటలు దాదాపుగా వీధి దీపాల వెలుతురులో ఆరుబయట నాటక ప్రదర్శనను గతంలో ఆస్వాదించేవారు. కాలానుగుణంగా ఆధునాతన భవంతిలో విజ్ఞానంతో రూపొందించిన కర్టన్లు, మైకులు, దేదీప్యమానంగా వెలిగే విద్యుత్తు దీపాల కాంతిలో నాటక ప్రదర్శనలు నేడు జరుగుతున్నాయి. అయితే సినిమాలు టీవీలు, డిష్ యాంటీ నాలు, సెల్ ఫోన్లు, ఎక్కువ కావడంతో ఈ నాటక ప్రదర్శనలకు కూడా గడ్డు పరిస్థితులు ఏర్పడ్డాయి, ఒకనాటి స ్కృతికి చిహ్నంగా నిలిచిన వీధి నాటకాలు పండుగలు, ఉత్సవాల్లో ప్రదర్శిస్తుండడటం ఒక విధంగా సంతోషించాల్సి ఉంది. ప్రభుత్వం జానపద, పౌరాణిక కళారూపాల అభివృద్ధికి కనీసం తమ ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసమైనా ఉపయోగించి ఆదుకునేందుకు చర్యలు గైకొనాల్సి ఉంది. మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే కళారూపాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రస్తుతం ఎంతో కాలంగా కళా రంగాన్ని నమ్ముకొని వస్తున్న కొన్ని కుటుంబాలు నాటకాల్లో వాడే దృశ్య మాలికలు, గదలు, కిరీటాలు, దుస్తులు, కత్తులు, ఇతర వస్తువులు అద్దెకిస్తూ నెట్టుకొస్తున్నాయి. రానున్న రోజుల్లో మన సంస్కృతి భావితరాలు మరచిపోకుండా ఉండేందుకు ప్రభుత్వం జానపదాలు కనుమరుగు కాకుండా చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## పార్టీకి బిసిలు పట్టుకొమ్మలు

### బిసి జయహో సభలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి ...విజయవంతమైన సభ





రాయచోటిటౌన్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :

తెలుగుదేశం పార్టీకి బిసిలు పట్టుకొమ్మలని టిడిపి అసెంబ్లీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని రాజు ఒలంపియాడ్ స్కూల్ ఎదురుగా ఉన్న స్థలంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గంలోని జయహో బిసి కార్యక్రమానికి ఎస్ఎన్ కాలనీలో ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుంచి వేలాదిమంది బిసి సభ్యులతో కలిసి బిసి జయహో సభకు రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బిసిలంతా పట్టుకొమ్మలని, అలాంటి బిసిలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ కల్పించిన ఘనత టిడిపిదేనని, 34 శాతం ఉన్న రిజర్వేషన్లను 24 శాతం తగ్గించి జగన్‌రెడ్డి బిసిలకు అన్యాయం చేశారన్నారు. బిసిలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేయడం మినహా రూపాయి నిధులు కూడా వెచ్చించలేదన్నారు. ఈ వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుండి అరాచకాలు సృష్టించడమే కాకుండా జిల్లాలో బిసి నాయకులపైన తప్పుడు కేసులు బనాయించి ఎంతో ఇబ్బందులకు గురి చేశారన్నారు. మొదటి నుంచి తెలుగుదేశం పార్టీ బిసిలకు అండగా నిలిచే పార్టీ అని, అలాంటి పార్టీని 2024 ఎన్నికల్లో తిరిగి అధికారంలోకి తీసుకరావడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీతోనే బిసిలకు న్యాయం జరగడమే కాకుండా బిసిలు రాజకీయంగా ఎదుగు దలకు చంద్రబాబు నాయకుడు అవకాశాలు కల్పిస్తారని తెలిపారు. బిసిలందరూ ఏకతాటిపై నిలిచి తనతో పాటు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థిగా సుగవాసి బాలసుబ్రమణ్యాన్ని కూడా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అనంతరం వివిధ బిసి కులాల వారు వారి కుల వృత్తులకు చెందిన పని ముట్లను వారికి అందించారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి, అన్నమయ్య జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రాజు, రాజంపేట పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యం, తంబళ్లపల్లె తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జయచంద్రారెడ్డి, రాజంపేట టిడిపి ఇన్‌చార్జి చంగల్ రాయుడు, రాజంపేట పార్లమెంట్ పరిధిలో ఉన్న బిసి నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్ ఇన్‌చార్జిలు పాల్గొన్నారు. అనంతరం ఎదురుగా ఉన్న శివరామాలయంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి సుగవాసి సుబ్రమణ్యంల శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు ఇరువురికి తీర్థ ప్రసాదాలు అందజేశారు.



## పేదల జీవితాలలో

# వెలుగులు నింపాలన్నదే సీఎం ధ్యేయం

### జెడ్ఎస్‌డీసీ భూముల రెగ్యులర్, ఫ్రీలాండ్ పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి



సంబేపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

పేదల జీవితాలలో వెలుగులు నింపాలన్నదే సీఎం జగన్ ధ్యేయమని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. బుధవారం సంబేపల్లెలో జరిగిన జెడ్‌హెచ్‌డీసీ భూముల రెగ్యులర్, ఫ్రీ లాండ్ పట్టాల పంపిణీలో డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, గొర్ల రమేష్‌రెడ్డి, మండల కన్వీనర్ ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపీపీ బరుగు రెడ్డన్నతో కలిసి శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకాష్ నగర్ కాలనీ దళితులకు సంబంధించి జెడ్‌హెచ్‌డీసీ భూములకు సంబంధించి మోటకట్ల గ్రామంలో 105 మంది రైతులకు 94 ఎకరాలు, నారాయణరెడ్డి గారిపల్లెలో 105 మంది రైతులకు 106.7 ఎకరాల భూములకు చట్టభద్దత, 2003కి ముందు డీకేటీ భూములకు రెగ్యులరైజ్ పట్టాలు 5610 మంది రైతులకు 3326.81 ఎకరాల భూములు, 2వ విడత అసైన్‌మెంట్‌లో 201 మంది రైతులకు 251.93 ఎకరాల భూములు, మొదటి విడత అసైన్‌మెంట్ కింద కొత్త డీకేటీ భూముల పట్టాలు లబ్ధిదారులు 277 మందికి 170.91 ఎకరాలు, ఇనాం భూముల పట్టాలు 534 మందికి 492.92 ఎకరాలనఉ పట్టాలుగా ఇవ్వడం జరుగుతోందన్నారు. 2004-2009 వైఎస్ఆర్ హయాంలో భూ పంపిణీ జరిగిందని ఆ తరువాత ఒక ఏడాది భూ పంపిణీ జరిగిందని తరువాత పేదలకు భూ పంపిణీ జరగలేదన్నారు. ప్రస్తుతం జగన్ పాలనలో భూ పంపిణీ జరుగుతోందన్నారు. పట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాత్ర అమోఘమని ఆయన ప్రశంసించారు. ప్రకాష్‌నగర్ కాలనీలో 212 మంది దళిత లబ్ధిదారులకు 217.74 ఎకరాలు జెడ్‌హెచ్‌డీసీ భూముల పట్టాల పంపిణీతో వారి కల నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో నిర్మలకుమారి, డీసీసీబీ డైరెక్టర్ వెంకట రమణారెడ్డి, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడు, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, నియోజకవర్గ బీసీ సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, జేసీఎస్ కోకన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, సర్పంచులు చిదంబరరెడ్డి, హసీనా, నూర్, దండు నాగభూషణ్‌రెడ్డి, వెంకట రమణ నాయక్, నాయకులు పాల వెంకటరమణ, నాయుడు, యువరాజు నాయుడు, ఎంపీటీసీలు భద్రయ్య, శ్రీధర్‌రెడ్డి, వరలక్ష్మి, వసంత, శ్రీనివాసులురెడ్డి, లయన్ అశోక్‌రెడ్డి, వంగిమల్ల వేణుగోపాల్‌రెడ్డి, లక్ష్మీకర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మల్లికార్జునరెడ్డి, వాయల్పాటి ఆనందరెడ్డి, కాకులపల్లె రమణారెడ్డి, గొల్లపల్లె సుబ్బారెడ్డి, శివారెడ్డి, మాజీ ఎంపీటీసీ శివయ్య, మాజీ డీసీఎంఎస్ డైరెక్టర్ బుల్లి వెంకటరమణ, తిరుపాల్ నాయక్, ఆర్ఎంపీ రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్టాండు ముందు భాగంలో ప్రభుత్వ స్థల క్రయ విక్రయాలు



బద్వేలు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త

### సెంటు స్థలం రూ.40 లక్షలకు వి క్రయం

### వ్యాపారాల పేరుతో విక్రయాలు ... పట్టించుకోని అధికారులు

పట్టణ నడిబొడ్డున్న ఉన్న ఆర్టీసీ బస్టాండు ముందు భాగంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో లక్షలలో క్రయ విక్రయాలు జరుపుతున్నారు. ఒకప్పుడు కేవలం పాకలు వేసుకుని చిరు వ్యాపారాలు చేసుకుంటున్న పేదలు అండగా పెట్టుకుంటే అవి నేడు లక్షలలో వ్యాపారాలకు నిలయంగా మారుతున్నాయి. గతంలో అధికారులు ఆర్టీసీ బస్టాండు ముందు బాగంలో ఉన్న చిన్న చిన్న దుకాణాలను తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఇది ప్రభుత్వ స్థలమని ట్రాఫిక్‌కు అడ్డంగా ఉందని ఇక్కడ నిర్మాణాలు చేపట్టకూడదని గతంలో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా ఒకానొక దశలో వాటిని తొలగించే ప్రక్రియను ప్రారంభించారు. వార పాకలుగా ఏర్పాటు చేసుకుని వ్యాపారం సాగించిన కొంతమంది ఈ రోజు నిర్మాణాలు చేపట్టి లక్షలలో అమ్మకాలు సాగిస్తున్నారు. ఎలాంటి పత్రాలు లేకుండా కేవలం ఒక అగ్రిమెంటు ఆధారం చేసుకుని సెంటు రూ.40 లక్షలతో అమ్మకాలు సాగిస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. ఆర్టీసీ బస్టాండు ముందు భాగమంతా ప్రభుత్వానికి సంబంధిం చిన స్థలం. ఆ స్థలంలో చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటుంటే అధికారులు పట్టించుకోలేదు. ఇప్పుడు దానిని అడ్డా చేసుకుని భవనాలు నిర్మించి అమ్మకాలు సాగిస్తుంటే చూసి చూడనట్లు ఉండడం పట్ల పట్టణ ప్రజలు మండిపడు తున్నారు. ఏరోజైనా వాటిని తొలగించేందుకు అధికారులకు అన్ని హక్కులు ఉన్నప్పటికీ నేడు కొంతమందికి తెలియక క్రయ విక్రయాలు జరపడంపై మండిపడుతున్నారు. ఇలా ప్రభుత్వ స్థలం కనపడిందంటే నెమ్మదిగా ఆక్రమించి వాటి నిర్మాణాలు చేపట్టి తర్వాత లక్షలలో అమ్మకాలు సాగించడం బద్వేలులో భూ కబ్జాదారులకు ఆనవాయితీగా మారింది. అధికారులు ఉక్కుపాదం మోపకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే రాబోయే రోజులలో పట్టణంలోని నడిబొడ్డున ఉన్న ప్రభుత్వస్థలాలు ఆక్రమించేందుకు వెనకాడరు వీరు. ఒక రూము రూ.40 లక్షలకు అమ్మకాలు సాగించారంటే వీటి విలువ ఎంత ఉంటుందో అర్థమవుతుంది. ఇలా అమ్ముకుంటూ వెళ్లాక అధికారులు తొలగించాలంటే అప్పుడు లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వారు కోర్టుకు వెళతారు. అప్పుడు అధికారులు కూడా ఏమి చేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. ఇలాంటి సమయంలో ప్రభుత్వ స్థలాలో క్రయ విక్రయాలు జరిపితే ఇలాంటి సంఘటనలు పునరావృతం కావని పలువురు కోరుతున్నారు.

# సర్వీసు రిజిష్టర్ ఇవ్వడంలో అధికారి జాప్యం

### 8 నెలలుగా కార్యాలయం చుట్టూ తిరిగినా స్పందించని అధికారి

### ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు... ఎస్ఐ చొరవతో పరిస్థితి అదుపులోకి...



ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఉపాధ్యాయుడు జాన్ విల్సన్




ఎస్ఐ చొరవతో ఎస్ఆర్‌ను తీసుకున్న బాధిత ఉపాధ్యాయుడు

రాజంపేట,ఓబులదారిపల్లె,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:

చావుకు తెగబడే వరకు సర్వీసు రికార్డ్ ఇవ్వలేదని బుధవారం ఓబులవారిపల్లి మండలం ఎం.ఈ.ఓ కార్యాలయం వద్ద ఆత్మహత్య చేసుకునేందుకు పాల్పడిన ఉపాధ్యాయుడు జాన్ విల్సన్‌ను సిఆర్‌పి,పాత్రికేయులు, ఎస్సై,రక్షించినట్లు ఆత్మహత్యకు పాల్పడిన ఉపాధ్యాయుడు రాజంపేట డిఎస్పీ కార్యాలయంలో బుధవారం ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన ఫిర్యాదు మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఉపాధ్యాయుడు కొన్ని ఏళ్లగా ఓబులవారిపల్లి మండలం పెద్దవరంపాడు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తూ గత ఏడాది జూన్లో పదోన్నతి పై, కడప జిల్లాలోని చాపాడు మండలానికి బదిలీ అయ్యారు. ఆయనకు సంబం ధించిన సర్వీస్ రికార్డు ఇవ్వలేదన్నారు. బదిలీ అయి 8 నెలలు కావస్తున్నా అధి కారి తన ఎస్సార్ రికార్డును ఇవ్వలేదని తెలిపారు. దీనికోసం ఎనిమిది నెలల నుంచి చాపాడు నుంచి ఓబులవారిపల్లె మండలానిరి తిరగడం జరిగిందన్నారు. 30 వేల రూపాయలు ఇస్తే గాని ఎస్ఆర్ ఇవ్వనని అధికారి డిమాండ్ చేసినట్లు తెలిపారు. లంచం ఇచ్చుకోలేక అధికారి కాళ్ళ వేళ్లాపడి బ్రతిమిలాడానన్నారు. 8 నెలల నుంచి జీతాలు రాక అప్పులపాలయ్యానన్నారు. కుటుంబ పోషణ కూడా భారమైందన్నారు. చేసేదేమి లేక చివరిగా అడిగి సర్వీస్ రికార్డు ఇవ్వకపోతే చచ్చిపోవాలనే ఉద్దేశంతో విషం బాటిల్ తీసుకొని విలేకరులకు సమాచారం ఇచ్చి ఉదయం తొమ్మిదిన్నర గంటలకే ఎంఈఓ కార్యాలయానికి చేరుకున్నానన్నారు. సుమారు గంట పాటు ఎదురు చూసినా అధికారి రాలేదన్నారు. ఇక చేసేదేమి లేక విషం తాగి ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధమయ్యానని తెలిపారు. ఆ సమయంలో అక్క దున్న వ్యక్తి సిఆర్‌పి ఉపాధ్యాయుడు విషం బాటిల్ లాక్కొని కాపాడారన్నారు. విషయం తెలుసుకున్న ఎస్సై చిన్న పెద్దయ్య తన సిబ్బందితో వచ్చి వివరాలు తెలుసుకొని న్యాయం చేస్తామని తెలిపారు. మండల విద్యాశాఖ అధికారిని ఉపాధ్యాయుడు జాన్ విల్సన్ ఎస్ఆర్ రికార్డును తీసుకొని స్టేషనుకు రావాలని చెప్పడంతో ఆయన రికార్డును తీసుకొని స్టేషన్ వచ్చారు. ఆ రికార్డును ఎస్.ఐ తన సమక్షంలో ఉపాధ్యాయునికి అప్పగించి ఇద్దరిని మందలించి పంపడం జరిగిందన్నారు. ఎస్ఆర్ రికార్డు తన వద్ద పెట్టుకొని నెలలుగా వేధించిన అధికారిపై తగు చర్యలు తీసుకోవాలని కూడా ఆయన డిఎస్పిని కోరినట్లు తెలిసింది.

## ముఖ్యమంత్రి ఆహ్వానం మేరకే...

# వైఎస్ఆర్‌సీపీలో చేరుతున్నా

### శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డి

### రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి టీడీపీకి ఎనలేని కృషిచేశా

### నాలుగేళ్లు రాజకీయాలకు దూరంగా ఉన్నా... టీడీపీ నన్ను పట్టించుకోలేదు

### మళ్లీ రాజకీయాల్లోకి రావాలని నా వర్గం కోరుకుంటోంది



వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుండి 2020 వరకు టీడీపీకి ఎనలేని కృషిచేశాను.. టీడీపీ నా కుటుంబం అనుకున్నా.. నాలుగేళ్ల రాజకీయాలకు దూరం గా ఉన్నా టీడీపీ నన్ను పట్టించుకోలేదు.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆహ్వానం మేరకు వైఎస్ఆర్‌సీపీలో చేరాలని నిర్ణయించుకున్నానని శాసనమండలి మాజీ డిప్యూటి ఛైర్మన్ ఎస్.వి.సతీష్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలో బుధవారం తన వర్గీయులతో ఆయన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను నమ్మిన నాయకుడు, ఆయన కుమారుడు నన్ను కొందరితో లాలూచి పడ్డానని అనుమానించారు. నాలుగేళ్లగా రాజకీయాలకు దూరంగా ఉన్నాను. మళ్లీ రాజకీయాల్లోకి రావాలని నా వర్గం కోరుకుంటోంది. నాలుగేళ్లగా నేను టీడీపీ వారికి కనపడలేదు. ప్రాణమైనా ఇవ్వడానికి సిద్ధపడ్డ నన్ను వైఎస్ కుటుంబంతో లాలూచి పడ్డానని అన్నారు. ఇంత అవమానించిన తరువాత ఆపార్టీలో ఉండటం సరికాదనే ఆరోజు రాజీనామా చేశాను. నాకోసం నాతో టీడీపీలో కలిసి తిరిగిన పెద్దనేతలు చంద్రబాబును అడిగినా ఆయన పట్టించుకోలేదు. కానీ నాలుగు రోజుల నుండి పరిస్థితులు మారి సీఎం జగన్ తనవారిని నా వద్దకు పంపించారని సతీష్‌రెడ్డి అన్నారు. నన్ను వైఎస్ఆర్ సీపీలోకి ఆహ్వానించడం ఎంతో ఆనందంగా అనిపించిందని ఆయన తెలిపారు. నేను ఎవరితో పోరాడానో వారే నాకు స్నేహహస్తం ఇచ్చారని, నేను ఎవరికోసమైతే ప్రాణాలు ఇవ్వడానికి సిద్ధపడ్డానో ఆయన నన్ను పట్టించుకోలేదన్నారు. సీఎం తన వారిని పంపిన తరువాత టీడీపీ వారు వచ్చారన్నారు. ఇప్పుడు మీరే చెప్పండి.. నేను ఎవరివైపు పోవాలోనని సతీష్‌రెడ్డి అన్నారు. ప్రతి గ్రామంలో మనఅందరి గౌరవాలు నిలబడే విధంగా వైఎస్ఆర్‌సీపీలో చేరడానికి ముందుకు వెళ్దామని తన అనుచరులను కోరారు. ఏ రకంగా అయితే టీడీపీకి గడిచిన 25ఏళ్లుగా సేవ చేశానో, అదే స్ఫూర్తితో అదే కట్టుబాటుతో రాబోయే కాలంలో పనిచేస్తానని సతీష్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్‌సీపీలో చేరేందుకు మీ అందరి సమక్షంలో నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. మనం ఎప్పుడూ ఊహించని విధంగా ఈ ప్రాంతం సుందరీకరణగా తయారవుతుందన్నారు. ఆత్మీయ సమావేశంలో సతీష్ కుమార్ రెడ్డి సోదరుడు విష్ణువర్ధన్‌రెడ్డి, కుమారులు రోహన్ నాగిరెడ్డి, తుషార్ నాగిరెడ్డి, సతీష్‌రెడ్డి అనుచర వర్గం పాల్గొన్నారు.

## ఫ్యూచర్ మైండ్ స్కూలులో సైన్స్‌డే సంబరాలు



రాజంపేటఅర్బన్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. చంద్రయాన్ నమూనాలతో పాటు పలు ప్రదర్శనలు విద్యార్థులు ప్రదర్శించారు. ఎగ్జిబిట్‌లు ప్రదర్శనలో ఉంచారు. గగన్‌యాన్ రాకెట్ల ప్రయోగాలు పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ నందకిశోర్ గౌడ్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

## అనాథ బాలికలకు మానవత చేయూత



రాజంపేటఅర్బన్ ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

బాలసదన్‌లోని విద్యార్థులు రాజంపేట మానవత స్వచ్ఛంత సంస్థ ప్రతినిధులు చేయూత నందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోతుగుంట రమేష్‌నాయుడు విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేయడం సంతోషంగా అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు అబ్దుల్లా, ప్రతినిధులు గోపాల్‌రెడ్డి, నంద కిశోర్, వేణుగోపాల్, బాలసదన్ ఇన్‌ఛార్జ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీగా వేమా నాగరాజా

వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



వేంపల్లెలోని రాజ్యసభ మాజీ సభ్యులు డాక్టర్ ఎన్.తులసిరెడ్డి స్వగృహం లో బుధవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీగా నియామక పత్రాన్ని వేమా నాగరాజా అందు కున్నారు. ఈ సందర్భంగా తులసిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో మంచి గుర్తింపు తెచ్చుకుని, పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. వేమా నాగరాజ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి కారణమైన తులసిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉపా ధ్యక్షుడు చెన్నకేశవ, జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, జిల్లా బీసీసెల్ ప్రధాన కార్యదర్శి ఉత్తన్న, జిల్లా కార్యదర్శి బాలం సుబ్బరాయుడు, అమర్‌నాథ్ రెడ్డి, మదనపల్లె పార్లమెంటు అభ్యర్థి సింగం రామకృష్ణారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు

ఖాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



బుధవారం నాడు ఖాజీపేటలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో భాగంగా స్థానిక బస్టాండ్ కూడలిలో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసిన అనంతరం భూ మయ్యపల్లి వద్ద ఉన్న వృద్ధా శ్రమం లో వృద్ధులకు అన్నదానం చేశారు. ఈ సంధర్భంగా టైలరింగ్ అసోసి యేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ రెడిమేడ్ రంగం విస్తరించడంతో టైలరింగ్‌కు గిరాకి తగ్గిందని, పరిస్థితి దయనీయంగా మారిందని దర్జీలు పేర్కొంటున్నారు. ప్రభుత్వం సబ్సిడి రుణాలు ఇవ్వాలని, కుట్టుమిషన్‌లకు ఉచిత కరెంట్ అందించాలని కోరారు. వారి జీవితాలకు టైలరింగ్ టైలరింగ్ ఆధారంగా మారిందని ఇప్పటికే అద్దె ఇళ్లల్లో గడుపుతున్నామని పూటకు ఐదు వేళ్ల నోట్లోకి వెళ్తున్న జీవితానికి భద్రత మాత్రం శూన్యం అని, ఆరోగ్య సమస్యలు సైతం వెంటాడుతుండటం కంటి చూపు దెబ్బతినడంతో భవిష్యత్తు అంధకారంగా మారుతోందని బాధపడుతున్నారు. ప్రభుత్వం చొరవ తీసుకొని తగిన న్యాయం చేయాలని దర్జీలు కోరారు. కార్యక్రమంలో టైలరింగ్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ విజ్ఞాన దినోత్సవ వేడుకలు

ఖాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల లో పిబ్రవరి 28న జాతీయ విజ్ఞాణ శాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంవత్సర జాతీయ సైన్స్ దినో త్సవ నేపథ్యం అయిన "ఇండి జీనియస్ టెక్నాలజి ఆఫ్ వికసిత్ భారత్"లో భాగంగా కృత్రిమ టెక్నాలజీని ఉపయోగించుకొని దాని ఆవశ్యకతను తెలియజేసేవిధంగా సైన్స్ ఫెయిర్ కార్య క్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో బీరం విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి, చైర్‌పర్సన్ సరస్వతమ్మ, డైరెక్టర్ స్వాతి, శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ భారతదేశ గడ్డపైనే చదువు కొని తలమానికమైన పరిశోధనలు జరిపి సైన్స్‌లోని శక్తి సామర్థ్యాలను ప్రపంచా నికి చాటి చెప్పిన మేధావి డాక్టర్ సర్ సి.విరామన్ అని అన్నారు. అనంతరం డైరెక్టర్ స్వాతి నా మతం సైన్స్ దాన్ని జీవితాంతం ఆచరిస్తాఅన్నారు. తుద్వి శ్వాస వరకు సైన్స్ పరిశోధనలోనే తన జీవితాన్ని గడిపిన మహోన్నత వ్యక్తి సర్ సి.వి రామన్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా, ప్రిన్సిపల్ హేమచందర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

గత, ప్రస్తుత అగస్తేశ్వరాలయంలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించారు. బుధవారం ఆయన పట్టణ నడిబొడ్డున ఉన్న అగస్తేశ్వరాలయంలో ఏర్పాటుచేసిన గోశాలను, వాహణశాలను, వేద పాఠశాలను ప్రారంభించారు. ముందుగా ఆయనకు ఆలయ పాలకమండలి చైర్మెన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, పాలకమండలి సభ్యులు సాదారంగా ఆహ్వానించి, ఆలయ మర్యాదలతో ఆహ్వానించారు. ఎమ్మెల్యే అగస్తేశ్వర స్వామిని, రాజరాజేశ్వరి దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం గోశాలను ఏర్పాటు చేసి గో సంరక్షణ చేయడం ఆనందకరమని,తమ ఆలయంలో అగస్తేశ్వర స్వామి ఉత్సవాల కోసం వాహనాలు సిద్ధం చేయించడం, వాహణశాలను ఏర్పాటు చేయడం, వేద విద్యార్థుల కోసం వేద పాఠశాల ఏర్పాటుచేయడం సంతోషకరం అన్నారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ డిప్యూటి కమీషనర్ గురుప్రసాద్, అసిస్టెంట్ కమీషనర్ శంకర్‌బాలాజి, ప్రొద్దుటూరు మున్సిపల్ చైర్మెన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, శివాలయం పాలక మండలి చైర్మెన్ కొత్తమిద్దు రఘురామిరెడ్డి, మాజీ పాలకమండలి చైర్మెన్ శెట్టిపల్లె రాంప్రసాద్‌రెడ్డి, పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

## దేశానికి సేవ చేసిన వ్యక్తి సివి రామన్

ముద్దనూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



దేశానికి ఎంతో సేవ చేసిన వ్యక్తి సివి రామన్ అని ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపా ధ్యాయులు రాజబాబు తెలిపారు. బుధవారం నాడు సైన్స్ దినోత్సవం సంధర్భంగా పాఠశాల లో సివి రామన్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ సంధర్భంగా ప్రధానోపాధ్యాయులు రాజబాబు మాట్లాడుతూ దేశానికి సేవ చేసిన వ్యక్తిని ఎవ్వరూ మరిచిపోవద్దని, అలాంటి వ్యక్తి మన దేశంలో పుట్టడం మన అదృష్టం అని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామసుబ్బమ్మ, ఇస్మాయిల్, ప్రసాద్, జయాకర్ పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చేరిన రావులపల్లె ఉపసర్పంచ్

ఖాజీపేట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



మండలంలోని పాటిమీదపల్లె గ్రామానికి చెందిన బత్తల శివ, రాచకోళ్ల సుబ్బరాయుడు, ఉప సర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి, ఎల్లోల సుబ్బయ్య, కరిమల నాగరాజు, నాగరాజు, నాగేష్, సుబ్రమణ్యం, సుబ్బరాయుడు 45కుటుంబాల వారు మైదుకూరు టిడిపి ఇన్చార్జీ పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తేదేపాలో బుధవారం చేరారు. ఈ సంధర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటామని వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటానని అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో నా గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. తాను రెండు సార్లు ఓడిపోయిన అవకాశం ఇవ్వండి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా అని తెలియజేశారు. బత్తల నాగశివ, ఉపసర్పంచ్ దుగ్గిరెడ్డి లక్ష్మిరెడ్డి తెలుగుదేశం పార్టీలో చేరడంతో రావుపల్లె పంచాయతీలో పార్టీ మరింత బలపడింది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, ఐటిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి, దాసరి శ్రీనివాసులు, తొట్టె రాము, పెద్దగంగయ్య, పెద్ద రమ ణయ్య, భాస్కర్‌రెడ్డి, వీరయ్య, పుల్లయ్యనాయుడు, ఖదీరుల్లా, నాగార్జున యాదవ్, గంగిరెడ్డి రాజేష్‌కుమార్ రెడ్డి(చిన్నా), నందాల్య సుబ్బయ్య, పల్లె గంగాధర్ తేదేపా నేతలు, కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.

## నాణ్యమైన విద్యను అందుబాటులోకి తేవడమే పేస్ లక్ష్యం

### పేస్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ త్యాగ్

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రొద్దుటూరులోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకు రావడమే పేస్ విద్యా సంస్థల లక్ష్యమని మేనేజింగ్ డైరెక్టర్ ప్రవీణ్ త్యాగ్ తెలిపారు. బుధవారం స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులో నెలకొల్పిన పేస్ ఇంటిగ్రేటెడ్ జూనియర్ కాలేజ్ ఐఐటి నీట్ శిక్షణ సంస్థను ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి ప్రారంభించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ముంబై కేంద్రంగా నాణ్య మైన విద్యను అందించే దిశగా పేస్ విద్యాసంస్థలను ప్రారంభించా మన్నారు. సుమారు దేశంలో 35 శాఖలు ఉన్నాయని, ఏపీలో మొట్టమొదటి శాఖ ప్రొద్దు టూరులో ప్రారంభించడం సంతోషకరమన్నారు. పేస్ విద్యా సంస్థ స్థాపించి నప్పటి నుండి అద్భుతమైన ఫలితాలను అందించిందన్నారు. ప్రధానంగా ఇంటి గ్రిటి విద్యతో పాటు నీట్ ఐఐటిలలో శిక్షణ ఉంటుందన్నారు. అనుభవజ్ఞులైన అధ్యాపకులచే విద్యార్థులను తీర్చిదిద్ది ఉత్తమ ర్యాంకులు వచ్చే దిశగా కృషి చేస్తామన్నారు. దేశంలో ఎంతో మంది పేస్ విద్యాసంస్థలలో చదివిన వారు ఉన్నత కొలువులలో ఉన్నారన్నారు. డైరెక్టర్ డాక్టర్ జీలాని బాష మాట్లాడుతూ ప్రొద్దుటూరులోని విద్యార్థులు కార్పొరేట్ విద్యకై బయటి ప్రాంతాలకు వెల్లలేక చదువులు మానుకుంటున్నారని తెలిపారు. వారందరి కోసం దేశంలోనే అత్తుత్యమ ఫలితా లను అందిస్తున్న పేస్ విద్యాసంస్థలను ప్రొద్దుటూరులో స్థాపించడం సంతోష కరమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్‌లు పాతకోట బంగారు మునిరెడ్డి, సీఎస్ ఖాజామొహిద్దీన్, టౌన్ బ్యాంక్ ఉపాధ్యక్షులు అక్రం మహమ్మద్‌గౌస్, కళాశాల డైరెక్టర్లు శంకర్‌రెడ్డి, షాకీర్ ఖురేషి, షేక్ మహబుబ్ బాష, అశ్వఖ్ హుస్సేన్, ఇమాంబాష, రూహుల్లా అధ్యాపకులు పాల్గొన్నారు.

## జానెడు స్థలం ఇవ్వని టిడిపి వైసిపిపై విమర్శలా?

### ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



గత చంద్రబాబు పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జానెడు స్థలం కూడ ప్రజలకు ఇవ్వని టిడిపి ఒకటిన్నర సెంటు ఇచ్చిన వైసిపిపై విమర్శలు చేసే నైతికత టిడిపికి లేదని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మండిపడ్డారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో వైసిపి వార్డు ఇంచార్జీలు గాండ్ల నారాయణస్వామి, నన్నేసాహెబ్‌లు నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయనతో పాటు సతీమణి రాచమల్లు రమాదేవి, యువ నాయకులు రాఘవేంద్రారెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వుసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రజాసంక్షేమ పథకాలు స్థానిక నాయకత్వం నిత్యం ప్రజలతో మమేకమై ఉండటమే ప్రజా ఆదరణకు నిదర్శనం అన్నారు. ఈ వార్డులో సంక్షేమ పథఖాల ద్వారా 24కోట్లు పేద కుటుంబాలకు ఆర్థికసహాయం అందించామన్నారు. మున్సిపల్ నిధుల కింద 40లక్షలు రోడ్లు, కాలు వలు అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. గత చంద్రబాబు పాలనలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో జానెడు స్థలం కూడ ఇవ్వలేదని విమర్శించారు. కానీ ఒకటిన్నరసెంటు స్థలము మంజూరు చేసిన వైసిపిపై విమర్శలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మిదేవి నాగరాజు, వైస్‌చైర్మెన్లు పాతకోట బంగారు మునిరెడ్డి, సీఎస్ ఖాజా మొహిద్దీన్, వార్డు ఇంచార్జులు నన్నే సాహెబ్, గాండ్ల నారాయణస్వామి, నాటక అకాడమి రాష్ట్ర డైరెక్టర్ బండారు సూర్యనారాయణ మరియు వైసిపి ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యూనివర్శిటిలో టాపర్లు మైదుకూరు విద్యార్థులు

మైదుకూరు పిబ్రవరి 28, ప్రభాతవార్త



యోగి వేమన విశ్వవిద్యా లయం విడుదల చేసిన డిగ్రీ మూడవ, ఐదవ సెమిస్టరు ఫలితాలలో మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు యూనివర్శిటి స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనపరిచి చరిత్ర సృష్టించారని ఈ సంధర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టరు పి.నారాయణ రెడ్డి తెలిపారు.ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులైన ఆర్.ఆయేషా బీఎస్సీ,బిజెడ్సి మూడవ సెమిస్టరులో9.95 గ్రేడ్ సాధించి యూనివర్సిట లో ప్రథమ ర్యాంకు సాధించారు.యస్.స్వరూపా 9.73 డ్రేడ్ సాధించి యూనివర్శిటి స్థాయిలో ద్వితీయ స్థానం సాధించడం గర్వకారణ మని పేర్కొన్నారు. బిజెడ్సి బిఎ గ్రూపులో 100శాతం ఉత్తీర్ణత సాధించడం అభినంద నీయమని బీఎస్సీ,ఎంపీ కంప్యూటర్ సైన్సులో9.12 గ్రేడ్‌తో ఎ.వసంత్ ఉత్తమ ఫలితాలను సాధించాలని తెలియజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి కళాశాల కీర్తిని ఇనుమడింపజేశారని ఈఘనకీర్తి సాధించిన విద్యార్థులను అధ్యాపకులను కళాశాల ప్రినిపాల్ పి.నారాయణ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్, అధ్యాపకులు పివి. కృష్ణారెడ్డి, అయ్యవారు రెడ్డి, రాధరామ్, సుబ్బరాయుడు, నవనీశ్వర్‌రెడ్డి, నరసింహ్మారావు పాల్గొన్నారు.

## సబ్ రిజిష్టర్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఆర్

ముద్దనూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



స్థానిక సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా రిజిస్టర్ అధికారి పివిఎన్ బాబు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండలంలోని 26గృహాలను, లే అవుట్లను స్థానిక రిజిస్ట్రార్ మహబుబ్ బాష ఆధ్వర్యంలో ఇరువురు కలిసి పరిశీలించారు. రిజిస్టర్ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందిగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

## ఘనంగా టైలర్స్ దినోత్సవ వేడుకలు

ప్రొద్దుటూరు, పిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణంలోని వికసిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో టైల ర్స్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వికసిత ఫౌండేషన్ ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంలో గాయత్రీ సేవా ట్రస్ట్ నీగినే వెంకటేశ్వర్లు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది మహిళలకు ఉపాధినిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్న వికసిత ఫౌండేషన్ చైర్మెన్ శూలం లక్ష్మిదేవికి ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టేలా భగవంతుడు ఆమెకు శక్తి సామర్థ్యాలు కల్పించాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో దేవిక మరియు ఉచిత శిక్షణ పొందుతున్న మహిళలు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాచమల్లు సమక్షంలో 100మంది వైసిపిలో చేరిక

ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలం కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని పాత అమృత నగర్‌కు చెందిన 100 మంది రామాలయ కమిటి చైర్మెన్ సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సమక్షంలో బుధవారం వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముందుగా వారందరికి ఎమ్మెల్యే సాగర స్వాగతం పలికి వైసిపి కండువా కప్పారు. ఈ సంధర్భంగా ఆయనముఖ్యమంత్రి జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల అమలు తీరును ఆయన వివరించారు. స్థానిక వైసిపి నాయకులు పెట్ల సుబ్బయ్య 50 వేలు ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, 4వ వార్డు కౌన్సిలర్ వరికూటి ఓబులజెడ్డి, నాటక అకాడమి రాష్ట్ర డైరెక్టర్ బండారు సూర్యనారాయణ, కొత్తపల్లె పంచాయతీ వార్డు మెంబర్లు లక్ష్మి నారాయణరెడ్డి, స్థానిక వైసిపి నాయకులు పెట్లు సుబ్బయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ పాల్గొన్నారు.

## నంది గోల్డెన్ అవార్డుకు ఎన్నిక

మైదుకూరు పిబ్రవరి 28, ప్రభాతవార్త



హైదరాబాదులో జరిగే నంది గోల్డెన్ అవార్డుకు ఎన్నికైన భూమిరెడ్డి రవి కల్యాణ్‌ను బిజెపి జాతీయ నాయకుడు సత్యకుమార్, జేడి లక్ష్మీనారాయణ ఆధ్వ ర్యంలో సన్మానించారు. సత్యకుమార్ మాట్లా డుతూ లలిత కళల విభాగంలోను, సమాజ సేవలో,దేశభక్తి సేవలో,ఉపాధ్యాయ వృత్తిలో, జర్నలిస్టుగా అనేక సన్మా నాలు, అవార్డులు అందుకున్న రవికల్యాణ్ తెలంగాణ రాష్ట్రం,హైదరాబాదు నడిబోడ్డున నిర్వహించే నంది గోల్డెన్ అచీవ్‌మెంటు అవార్డు రావడం సంతోషకరమన్నారు. ఈ సంధర్భంగా రవికల్యాణ్ మాట్లాడుతూ ఈ అవార్డుకు ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు. మార్చి 3వతేది బిర్లామందిర్ లో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఫిలిం యాక్టర్ శివ,బలగం సంజీవ్ గౌడ్, స్పోర్ట్ అథారిటి ఆఫ్ ఏపి ఎస్ఎస్‌పి చైర్మెన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి,తెలంగాణ సినిమాటోగ్రఫి మినిష్టరు కోమటిరెడ్డి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో మెగా ఎంటర్ప్రైజ్ నంది గోల్డెన్ అచీట్మెంటు అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు.

## 16న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి విడుదల

### రైతు సమ్మేళనం నిర్వహించిని కృషి విజ్ఞాన కేంద్రం

మైదుకూరు రూరల్,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి 16వ విడత నిధుల విడుదల సందర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం. ఒనిపెంటలో రైతులను సమావేశా పరిచి ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించడం జరిగింది. ఈ సంద ర్భంగా కృషి విజ్ఞాన కేంద్రం ఇన్చార్జి అధికారి సైంటిస్ట్ డాక్టర్ ఎన్ శ్రీవిద్యారాణి మాట్లాడుతూ ఈ పథకం ద్వారా వచ్చే నిధులు రైతులకు ఎంతో ఆసరాగా అవు తున్నాయని,ముఖ్యంగా సన్నకారు, చిన్న రైతులకు అబ్ది కలుగుతుందని వివరిం చారు. అభ్యుదయ రైతు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమం రైతు లకు అందుబాటులోకి రావడం వల్ల రైతులకు పంటకు కావాల్సిన ఇన్‌పుట్ కొనుక్కోవడం సులభతరం అయిందని కొనియాడారు. డాక్టర ఫిరోజ్ హుస్సేన్ శాస్త్రవేత్త (ఉద్యాన విభాగం)మాట్లాడుతూ ఉద్యాన రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా అందుతున్న ఇతర పథకాలు గురించి కూడా వివరించారు. డాక్టర్ బి.ఎస్ కాంతిశ్రీ శాస్త్రవేత్త(గృహ విజ్ఞానం) మాట్లాడుతూ రైతులు ఈ కేవైసీ చేసుకోవా లని తద్వారా ఈ విడత నిధులు రైతుల ఖాతాల్లోకి చేరెందుకు ఆటంకం లేకుండా చూసుకోవాలని చెప్పారు.డాక్టర్ ఎస్ లావణ్య (పశు వైద్య విభాగం) మాట్లాడుతూ ఈ పథకాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని పాడి పంటలు రైతుకి ఆధారం అన్నారు.గంగయ్య గ్రోమోర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే దేశ సంక్షేమమని అన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన రైతులు ఆర్ హెచ్‌డబ్ల్యూ ఈపి విద్యార్థినిలు కూడా హాజరయ్యారు.

## ఉపాధిలో కూలీల సంఖ్యను పెంచాలి



దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

మండలంలోని 23 గ్రామ పంచాయతీల్లో ఉపాధి హామీలో భాగంగా ప్రతి గ్రామంలో కూలీల సంఖ్య పెంచాలని ఏపీవో వసంతకుమార్ అన్నారు. బుధవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో 200 మందికి తగ్గకుండా ౘకూలీలు పనిచేసేలా చూడాలన్నారు. ప్రజలకు, రైతులకు అవసరమైన పనులు కల్పించాలన్నారు. అలాగే ఉపాధి హామీకి సంబంధించిన మస్టర్లలో కొట్టివేతలుండరాదన్నారు. సక్రమంగా సంతకాలు చేయించాలన్నారు. రికారడ్డులు ఎప్పటికప్పుడు అప్‌డేట్ కావా లన్నారు. ఈసీ ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## నాదెండ్ల మనోహర్‌ను కలిసిన ఎల్లటూరు శ్రీనివాసరాజు

రాజంపేట,ఫిబ్రవరి 28,ప్రభాతవార్త:



రాజకీయంగా జనసేన పార్టీ తరపున రాజంపేటకు అవకాశం వచ్చే అవకాశాలు మెండుగా కనబడు తున్నాయని, ఎలాంటి ఆలోచన పెట్టుకోవద్దని, రాజంపేట నియోజకవర్గం జనసేన నాయకుడు వెల్లటూరు శ్రీనివాసరాజుకు జనసేన పార్టీ పిఏసి అధ్యక్షుడు నాదెండ్ల మనోహర్ భరోసా ఇచ్చినట్లు తెలిసింది. బుధవారం తాడాపల్లెగూడెంలో తెలుగుదేశం, జనసేనపార్టీలు నిర్వహిస్తున్న ఉమ్మడి భారీ బహిరంగ సభకు వెల్లటూరు శ్రీనివాసరాజు అత్యదికమంది ఉను చరలతో హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన బుధవారం నాదెండ్ల మనోహర్ ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నాదెండ్ల మనోహర్ మాట్లా డుతూ రాష్ట్రంలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి అన్నారు. దీనికి తగట్టు గానే జనసేన అభ్యర్థి స్థానాలు కూడా రోజుకో మలపు తిరుగుతూ రకరకాల వదంతులు వస్తుంటాయన్నారు. అధిష్టానానికి ఒక నిర్ధిష్టమైన నిర్ణయం ఉందన్నారు. ఇప్పటికే కడప అన్నమయ్య ఉమ్మడి జిల్లాలకు సంబంధించి రాజంపేట, రైల్వేకోడూరు స్థానాలను రెండు పార్టీల సమైక్యతతో జనసేన కోరడం జరిగిందన్నారు. దీనికి అటు తెలుగుదేశం ఇటు జనసేన పార్టీ అధిష్టానాలు సమా లోచనలు చేస్తున్నాయి అన్నారు. రాజంపేట స్థానాన్ని ఎలాగైనా జనసేనకు కేటాయించాలని కోరుతున్నామన్నారు. ఇప్పటికే పలు దఫాలుగా అడగడం కూడా జరిగిందన్నారు. ఎలాంటి అపోహలకు లోను కాకుండా మీ వంతు మీరు ప్రజల్లో ఉండాలన్నారు.ఏ క్షణమైనా పార్టీ అధిష్టానాలు నిర్ణయానికి వచ్చి అభ్యర్థిత్వలను ఖరారు చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి నిరోత్సాహపడ కుండా ముందుకు సాగాలని పవన్ కళ్యాణ ఆశవయ సాధనలను ప్రజల్లోకి తీసు కెళ్లాలని సూచించారు. కాస్త ఓపిక పడితే అంత మంచే జరుగుతుందని మీకు ముం దు ముందు మంచి అవకాశాలు కూడా పార్టీ నుంచి అందుతాయని, త్వర లోనే అధిష్టానం నుంచి మంచి పిలుపు కూడా వస్తుందని,ఎలాంటి నిరాశకు పోకుం డా గట్టి పట్టుదలతో పార్టీకి పనిచేయాలని, ప్రస్తుతం జరుగుతున్న తర్జన, భర్జనలు ఏ సమయంలో ఏ స్థానం జనసేనకు కేటాయిస్తుందో చెప్పలేమని, రా జంపేటకు వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయని భరోసా నిచ్చినట్లు తెలిసింది.

## శ్రీసాయి వికాస్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

చిట్వేలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



స్థానిక చిట్వేలి గ్రామంలోని శ్రీసాయి వికాస్ పాఠశాలలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థులు వారి ప్రతిభ నైప ణ్యాల కనుగుణంగా వివిధ రకాల ప్రాజెక్టులను రూపొందించి పాఠశాల ప్రాంగ ణంలో ప్రదర్శించారు. పాఠశాల కరస్పాండెంట్ తిరుమల రెడ్డయ్య ఈ కార్య క్రమాన్ని జ్యోతి వెలిగి ప్రారంభించారు. స్పేస్ రాకెట్, మానవ హస్తి పంజరం తదితర విభిన్న రూపాల్లో ప్రాజెక్టులు చేసిన విద్యార్థులను అభినందించారు. ప్రధానోపాధ్యాయులు షాజీ భాస్కర్ మాట్లా డుతూ భారతరత్న, నోబెల్ బహు మతి గ్రహీత సీవీ రామన్ రూపొందించిన రామన్ ఎఫెక్ట్ పరిశోధన ఫలి తాన్ని ధ్రువపరిచిన ఫిబ్రవరి 28ని జాతీయ సైన్స్ దినోత్సవంగా భారత ప్రభుత్వం ప్రకటించిందని పిల్లలందరికి తెలిపారు. మారుతున్న కాలానికి అను గుణంగా ప్రతి విద్యార్థి సాంకేతికతను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. సైన్స్ ప్రాజెక్టు ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన పిల్లలకు ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందించారు.

## అయ్యప్పస్వామి ఆలయ అభివృద్ధికి విరాళం

కమలాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:

కమలాపురం పట్టణంలో ఉన్న అయ్యప్ప స్వామి భక్తుల కోరిక మేరకు దేవాలయం అభివృద్ధికి కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్ర నాథ్‌రెడ్డి రూ.6లక్షలు విరాళం అందించారు. అనంతరం ఆయన బుధవారం స్వామివారిని దర్శిం చుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రభంజనం

జమ్మలమడుగు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త



ప్రభుత్వ డిగ్రీ కళాశాల జమ్మలమడుగు వైవీయూ మంగళవారం విడుదల చేసిన 3, 5 సెమిస్టర్ పరీక్ష ఫలితాలలో జమ్మలమడుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించడం జరిగిందని ఆ కళాశాల ప్రిన్సిపల్ డా.జి.చంద్రశేఖర్ మరియు వైస్ ప్రిన్సిపల్ ఎస్సీ సంజీవరెడ్డి, ఎకనా మిక్స్ అధ్యాపకుడు డా.ఎంసుధీర్‌రెడ్డి, పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు డా.సి. రమణా రెడ్డి విద్యార్థులను అభినందించారు. ఇమ్రాన్ బాషా, ప్రసన్న కుమార్, రామ తులసి, రమాదేవి, రమాదేవి, కిరణ్‌కుమార్ విద్యార్థులను అభినందించారు. 5వ సెమిస్టరులో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన బీఏ హెచ్ఈపీ గ్రూపు నందు మొదటి స్థానం, 3వ స్థానం సాధించిన ఏకైక కళాశాల అని తెలిపారు.

## సాయి భారతి పాఠశాలలో సైన్స్ ఫెయిర్ వేడుకలు

ఒంటిమిట్ట పిభ్రవరి28ప్రబాతవార్త

స్థానిక సాయి బారతి పాఠశాలలో బుధవారం సైన్స ఫెయిర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ-2 ప్రబాకర్ విచ్చేశారు. విద్యార్దులు తయారు చేసిన వర్కింగ్ నమూనాలను నిశిత ంగా పరిశీలించారు. విద్యార్దులు నమూనాలు ఏ విదంగా తయారు చేశారు, వాటివల్ల సమాజానికి ఏ విదంగా ఉపయెగం కలుగుతుంది ఆనివారిని ఆడిగి తెలుసుకున్నారు.సర్‌సివి రామన్ ఎఫెక్ట్ కనుగోన్న రోజును జాతీయ సైన్స దినోత్సవంగా బారత దేశం ప్రకటించిందని తెలిపారు. ఇటువంటి సైన్ష్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్దులు జాఞన జిజ్ఞాస పెరిగి భవిష్కత్తు లలో విజాఞన రంగంలో నూతన ఒరవడి సృష్టించేందుకు ఆవకాశం కలుగుతుందాన్నరు.ఈ కార్యక్రమంలో పాంశాల ఆదినేత రామతులసి, ప్రదానోపాద్యాయుడు సుబ్బరామయ్య, ఉపాద్యాయులు సురేస్,పద్మ, విద్యార్దులు తదితరులు పాల్గోన్నరు.

## మద్యం స్వాధీనం - కేసు నమోదు

దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

అనుమతులు లేని మద్యం విక్రయిసఢ్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 15 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్సై రామ్మూర్తి తెలిపారు. దువ్వూరుకు చెందిన నాయబ్ అనే వ్యక్తి దువ్వూరు పరిసరాల్లో అధిక ధరలకు మద్యం విక్రయిస్తుండడంతో అరెస్టు చేసి మద్యం స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

## గుర్తు తెలియని వాహణం ఢీకొని వ్యక్తి మృతి

ముద్దనూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త

తాడిపత్రి నుండి కడప రహ దారిపై ముద్దనూరు మండలం కొత్తపల్లె గ్రామ సమీపంలో బుధవా రం తెల్లవారుజామున గుర్తు తెలి యని వాహణం ఢీకొని వ్యక్తి మరణించినట్లు సీఐ దస్తగిరి తెలిపారు. సుమారు 55 నుంచి 60ఏళ్ల మధ్య వయసున్న ఓ గుర్తు తెలి యని వ్యక్తి వాహణం ఢీ కొనడంతో అక్కడి కక్కడే మృతి చెందాడని, మృత దేహాన్ని జమ్మల మడుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేశా మన్నారు. ఫోటోలోని వ్యక్తి గురించి తెలిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

**పేరు మార్పు**

సయ్యద్ షక్దర్ వలీ (పాతపేరు) డోర్.నెం. 2/246, జెండామాను వీధి, శ్రీ కోదండరామస్వామి దేవాలయం, దర్జిపల్లి రోడ్, ఒంటిమిట్ట మం॥ వైఎస్ఆర్ కడప జిల్లా.ఎ.పి. నేటి నుండి సయ్యద్ షక్దర్ అలిగా మార్చుకోబడినది. గమనించగలరు.

## ఘనంగా సీవీ రామన్ జన్మదిన వేడుకలు

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



మండలంలో బుధవారం ఎంఈవోలు త్యాగరాజు, నాగ సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో సర్ సీవీ రామన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం మండలంలోని పాఠశాలల్లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా డా.సీవీ రామన్ చిత్రపటానికి పూజలు నిర్వహించి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ప్రతి పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రదర్శన నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జేసీఆర్ ఆధ్వర్యంలో బీసీ గర్జనకు తరలిన పసుపు దండు

– 500 వాహనాల్లో రాయచోటికి బీసీలు

బి.కొత్తకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలో జరిగిన బీసీ గర్జన భారీ సభకు తంబళ్లపల్లె నియోజకవర్గం నుంచి తెదేపా అభ్యర్థి దాసరిపల్లి జయచంద్రారెడ్డి సారథ్యంలో బుధవారం వేలాదిగా బీసీ నాయకుల పసుపు దండు తరలి వెళ్లింది. ఉదయం దాసిరిపల్లి జయచంద్రారెడ్డి పార్టీ కార్యాలయం వద్దకు నియోజకవర్గంలోని ఆరు మండలాలకు చెందిన బీసీ నాయకులు పెద్దఎత్తున తరలివచ్చిన బీసీ సోదరులకు జయచంద్రారెడ్డి అభివాదం చేస్తూ బీసీ గర్జన విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ తెదేపాకు వెన్నుముకగా నిలిచిన వెనకబడిన తరగతులను ఒక్క చాన్స్ పేరుతో మోసం చేసిన వైకాపా ప్రభుత్వం ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలేసిందని బీసీ కార్పొరేషన్‌ను సైతం ఎత్తివేసి వారికి అందాల్సిన కార్పొరేషన్ నిధులను నవరత్నాలకు మళ్లించి వారిని నిరాశ్రయులను చేసి వారి జీవనోపాధిపై గండి కొట్టి వారిని బజారుపాలు చేసినట్లు చెప్పారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో బీసీల అభివృద్ధికి తన వంతు పూర్తి సహకారం అందిస్తానని రాబోయే రోజుల్లో బీసీలకు స్వర్ణయుగం రానున్నదని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా బీసీలు చంద్రబాబు నాయుడు, జయచంద్రారెడ్డి నాయకత్వాలు వర్దిల్లాలి, బీసీల ఐక్యత వర్దిల్లాలి, జయహో బీసీ నినాదాలతో ఆ ప్రాంతం మారుమోగింది. అనంతరం జయచంద్రారెడ్డి వెంట అశేష జనవాహిని కాన్వాయ్‌తో రాయచోటికి తరలి వెళ్లారు.

## అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు ఏవి

బహుజన యువసేన అధ్యక్షులు పునిత్

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



పట్టణంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నియమ నిబంధనలకు వ్యతిరేకంగా నడుస్తున్న ఆసుపత్రులపై చర్యలు ఏవి అంటూ బహుజన యువసేన అధ్యక్షులు పునిత్ తెలిపారు. అనుమతులులేని ఆసుపత్రులపై గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు ఆసుపత్రులపై చర్యలు తీసుకోకపోవడంతో బుధవారం డిఎంఅండ్‌హెచ్‌ఓను కలవడానికి వెళ్ళగా సెలవులో ఉండడంతో డివైడిఎంఅండ్‌హెచ్ఓ శిరోమణిని కలవడం జరిగిందన్నారు. గతంలో ఫిర్యాదు చేసిన వివరాలను అమె ద్వారా అడిగి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో 30నుంచి35 ప్రైవేటు ఆసుపత్రులకు రిజిస్ట్రేషన్ లేకుండా ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా ఆసుపత్రులు నడుపుతున్నట్లు తెలిపారు. అధికారుల తనిఖీల తరువాల అనుమతుల కోసం ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోగా అధికారులు తిరస్కరించినట్లు తెలిపారు. కమీషనర్ ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు చేసి అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చినా డిఎంఅండ్‌హెచ్ఓ సెలవుపై ఉండడం వల్ల కాలయాపన జరుగుతుందన్నారు. అతి త్వరలోనే అనుమతులు లేని ఆసుపత్రులపై చర్యలు తీసుకొంటామని డిప్యూటి డిఎంఅండ్‌హెచ్ఓ తెలిపారన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నవీన్, సుధాకర్, శశికుమార్, సునీత్ తదితరులు పాల్గొన్నారు.

## సినిమా సెట్‌లగా కుప్పంకు హంద్రీనీవా నీళ్ళు

టిడిపి పార్లమెంటరీ నేత ఆర్‌జె.వెంకటేష్

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :




సినిమా సెట్‌లాగా కుప్పంకు హంద్రీనీవా నీళ్ళు ఇస్తున్నట్లు మోసపూరిత మాటలు, మోసపూరిత పనులు జగన్‌మోహన్‌రెడ్డికి అలవాటేనని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. బుధవారం కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కుప్పంలో చేసిన షో ఒక్కరోజులోనే తేటతెల్లమైందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు పులివెందల నియోజకవర్గానికి నీరు ఇచ్చి చీని, నిమ్మ, అరటి తోటలను కాపా డడం జరిగిందన్నారు. అది జీర్ణించుకోలేని ముఖ్యమంత్రి కుప్పానికి క్రిష్ణానీరు ఇచ్చామని చెప్పుకోవడానికి ఆడిన హైడ్రామా 24గంటల్లోనే తేటతెల్లమైందన్నారు. నీరు ప్రారంభానికి బటన్ నొక్కిన మరుసటిరోజే నీళ్ళు నిలిచిపోవడం ఆశ్చర్యకరంగా ఉందన్నారు. చంద్రబాబునాయుడు హయాంలోనే 85శాతం హంద్రీనీవా కెనాల్ పనులు పూర్తి అయ్యాయన్నారు. ఎన్నికల స్టంట్‌గా ముఖ్యమంత్రి ఆడిన డ్రామా అన్నారు. కార్యక్రమంలో అన్వర్‌బాషా, రాజన్న, ప్రభాకర్ పాల్గొన్నారు.

## హింసా రాజకీయాలను ప్రేరేపిస్తున్న సిఎం

మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్



మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

ప్రశాంతమైన కుప్పంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హింసా రాజకీయాలను ప్రోత్సహిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్ తెలిపారు. బుధవారం ఆయన పార్టీ కార్యాలయంలో విలకర్లతో మాట్లాడుతూ జగన్ సిఎం అయ్యాక కుప్పంలో గ్రానైట్ దోపిడి జరుగుతోందని, ద్రవిడ విశ్వవిద్యాలయాన్ని కలుషితం చేశారన్నారు. ఎన్నికల స్టంట్ కోసం కుప్పానికి క్రిష్ణాజలాలు ఇస్తున్నట్లు ఒక్కరోజు నీరు పారించి నిలిపివేయడం ఆయనకే దక్కిందన్నారు. కుప్పంకు ఏదో చేస్తాననడం అమ్మకు అన్నం పెట్టలేనివాడు, పిన్నమ్మకు బంగారు చేస్తానన్న చందాన ఉందన్నారు. కుప్పంలో సంక్షేమ పథకాలపై జగన్ చెప్పేది అంకెల గారడీ, అపద్దాలే అన్నారు. ధరలు, పన్నులు, చార్జీలు, అప్పుల బాదతో ఒక్కో కుటుంబంపై రూ.8లక్షలు భారం మోపీ పేదల ద్రోహిగా ముఖ్యమంత్రి మిగిలారన్నారు. ప్రశాంతమైన కుప్పం పులివెందల్లా హింసామయం కాకూడదు అంటే వచ్చే ఎన్నికల్లో వైకాపాను ఓడించి టిడిపిని ఆదరించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొమ్మలపాటి యశశ్విరాజ్, దేవరింటి శ్రీనివాసులు, ఎర్రబల్లివెంకటరమణారెడ్డి, ప్రభాకర్, వేణుగోపాల్‌రెడ్డి, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు మృతి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదంలో గాయపడిన యువకుడు బుధవారం మృతి చెందాడు. గత మూడు రోజుల క్రితం మదనపల్లె రూరల్ మండలం బార్లపల్లె వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుమంది మృతి చెందగా హరీష్ విషయం తెలిసిందే. గాయపడిన హరీష్ మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ మృతి చెందాడు. పట్టణంలోని గౌతమీనగర్‌కు చెందిన లేట్ నాగరాజు, రెడ్డమ్మ దంపతుల కుమారుడు హరీష్ చేనేత కార్మికునిగా పనిచేస్తున్నారు. ఇతనికి బార్య మల్లేశ్వరీ, కుమార్తె హేమశ్రీ, కుమారుడు గగన్‌లు కలరు. ఆదివారం జరిగిన స్కార్పియో ప్రమాదంలో హరీష్ తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన హరీష్‌ను తిరుపతి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించి తిరిగి ఇంటికి తీసుకెళ్లాలని తెలిపారు. తిరిగి మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. జిల్లా ఆసుపత్రిలో చికిత్సలు పొందుతూ హరీష్ బుధవారం మృతి చెందాడు. దీంతో మృతిచెందిన వారిసంఖ్య 6కు చేరింది. తాలూకా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గోకుల్‌దాస్ చారిటబుల్ ట్రస్ట్‌చే జిల్లా ఆసుపత్రికి పరికరాలు వితరణ

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



గోకుల్ దాస్ చారిటబుల్ ట్రస్ట్‌చే జిల్లా ఆసుపత్రికి రూ.30లక్షల విలువ చేసే పరికరాలను వితరణగా అందజేశారు. బుధవారం పరికరాలను గోకుల్ దాస్ చారిటబుల్ ట్రస్ట్ జనరల్ మేనేజర్ ఎస్‌వి.మల్లికార్జున, డిప్యూటి జనరల్ మేనేజర్ మహంతోష్ బంగారిలు మెడికల్ సూపరిడింటెంట్‌లకు అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ పద్మాంజలి మాట్లాడుతూ గోకుల్‌దాస్ చారిటబుల్ ట్రస్ట్‌చే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. జిల్లా ఆసుపత్రికి రూ.30లక్షలు విలువ చేసే వాటర్‌ప్లాంటు, వీల్ చైర్లు స్ట్రక్చర్లు, ట్రాలీలు, అదునాథన బీపిమిషన్లు, కాన్పులకు సంబంధించిన పరికరాలను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ ఎంఎస్.రాజు,మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ జమున, ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, డిప్యూటీ సూపరిండెంట్ బాబు, వైద్యులు సరస్వతమ్మ,గోకుల్‌దాస్ చారిటబుల్ ట్రస్ట్ మేనేజర్లు బాలసుబ్రమణ్యం, విజయకుమార్ పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి శాస్త్రవేత్తలు

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బాలాజీనగర్‌లో సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులోని పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు ఆసక్తికరంగా ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఓలు ప్రభాకర్‌రెడ్డి, రాజగోపాల్, ఎస్టీయూ అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌లు మాట్లాడుతూ సివిరామన్ కొనుగొన్న సూత్రాలపై వివరించారు.కార్యక్రమంలో ప్రదానోపాధ్యాయులు జనార్థన్, సైన్స్ ఉపాధ్యాయురాలు శైలజ, ఉపాధ్యాయులు సరోజ, అమర్‌నాథ్, ఈశ్వర్‌నాయక్, ఆనంద్, కాశీనాథ్, విశ్వప్రసాద్ పాల్గొన్నారు.

## శ్రీచైతన్య టెక్నోస్కూల్‌లో సైన్స్ దినోత్సవం

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



శ్రీచైతన్య టెక్నోస్కూల్ మొదటిబ్రాంచ్‌లో సివిరామన్ జయంతి సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంస్థ ఏజిఎం సురేష్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని విజ్ఞాన శాస్త్రం గొప్పతనాన్ని తెలుసుకొని దేశాభివృద్ధికి అడుగులు వేయాలని సూచించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు సైన్స్‌పై చూపుతున్న చొరవ, వారిచేసే ప్రాజెక్టులు ఎంతో ఆనందాన్ని ఇస్తున్నాయని ప్రతి ఒక్కరూ సివిరామన్ ఆశయాలను నెరవేర్చాలని తెలిపారు. ఈకార్యక్రమంలో డీన్ అనీల్‌కుమార్, సిబ్యాచ్ ఇన్‌చార్జ్ వెంకటేష్; ప్రైమరీ, ప్రీప్రైమరీ ఇన్‌చార్జ్‌లు, సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ దినోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో బుధవారం టైలర్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మండలంలోని టైలర్స్ అధ్యక్షులు కరీం, ఉపాధ్యక్షులు వాసుల ఆధ్వర్యంలో టైలర్స్ అందరనూ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. టైలర్స్ యూనియన్ వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేస్తూ బాణసంచా పేల్చుతూ అంబేద్కర్ కూడలిలో మానవహారం నిర్వహించారు.కార్యక్రమంలో మండలంలోని టైలర్లు పాల్గొన్నారు.

## పల్స్‌పోలియోపై అవగాహన సదస్సు

రామసముద్రం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



మండల కార్యాలయంలో పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్లు ప్రత్యూష, సిహెచ్ఓ రమాదేవిలు పాల్గొని పల్స్ పోలియోపై బుధవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ మార్చి 3నుంచి 5వ తేది వరకు పల్స్‌పోలియో నిర్వహిస్తామని తెలిపారు. 0నుంచి 5ఏళ్ళ పిల్లలందరికి పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ నారాయణస్వామి, డాక్టర్ ప్రత్యూష, సిహెచ్ఓ రమాదేవి, హెల్త్ సూపర్‌వైజర్, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## సైన్స్‌తోనే మానవ మనుగడ

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



సైన్స్‌తోనే మానవ మనుగడ సాధ్యమని జడ్పి ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎం. సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం జాతీయ విజ్ఞాన దినోత్సవంను పురష్కరించుకొని జడ్పి ఉన్నత పాఠశాలలో సైన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులు వివిద సైన్స్ ప్రాజెక్టులు, మోడల్స్‌ను ప్రదర్శించారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులను హెచ్‌ఎం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైజ్ఞానిక అభివృద్దిలో పెంపొందించాలని తెలిపారు. సైన్స్ లేనిదే జీవితం లేదన్నారు. ముందుగా సివిరామన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్స్‌లో సైన్స్ దినోత్సవం

కురబలకోట, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



కురబలకోట మండలం అంగళ్ళు సమీపాన ఉన్న వెలసిన మిట్స్ కళాశాలలో బుధవారం సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సివి.రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ భారతీయ వైజ్ఞానిక ప్రతిభ ప్రపంచానికి తెలిపిన రోజుగా పరిగణిస్తామని, వైజ్ఞానిక రంగంలో నోబుల్ అందుకొన్న దేశం మనదేనన్నారు. వైజ్ఞానిక ఆవిష్కరణల్లో భారతీయులకు నోబుల్‌రావడం గగనం అలాంటిది సివిరామన్ ఆ ఘనత సాధించారు. ఈసైన్స్ దినోత్సవంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్, భౌతికశాస్త్ర విభాగాదిపతి చంద్రశేఖర్, బిటెక్ పస్ట్‌ఇయర్ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రమోహన్, ఎస్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యాసంస్థలు ఘనంగా సైన్స్ దినోత్సవం

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



మదనపల్లె బాష్యం విద్యాసంస్థలు బుధవారం సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలు పలువురిని ఆకట్టుకొన్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న డాక్టర్ సతీష్ మాట్లాడుతూ సైన్స్ దినోత్సవాలు నిర్వహించడంచే విద్యార్థుల నపుణ్యాన్ని వెలకితీయవచ్చు అన్నారు. దీంతో ఎక్కువ మంది విద్యార్థులు శాస్త్రవేత్తలు వైద్యరంగాల్లోకి ప్రవేశించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి విద్యార్థి ఏదో ఒక నైపుణ్యం కలిగి ఉంటారని వాటిని వెలికి తీయడం కోసం ఇటువంటి ప్రదర్శనలు ఉపయోగకరంగా ఉంటాయన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిటిఎంలో మార్చి 3వరకు ఎద్దుల పరుష

మదనపల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



మదనపల్లె రూరల్ మండలం సిటిఎంలో నేటినుంచి మార్చి 3వ తేది వరకు ఎద్దుల పరుష కొనసాగుతుందని నలవీర గంగాభవాని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక సర్పంచ్ ఆనంద పార్థసారధి, ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రాలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి జాతరలో భాగంగా ఏటా ఎద్దులపరుష నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు.వివిధ ప్రాంతాల నుంచి రైతులు వచ్చారన్నారు.

## తపాలా సేవలనుప్రజలు సద్వినియోగం చేసుకోండి

జాఫర్ సాదిక్

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



ప్రజలు తపాలా సేవల సద్వినియోగం చేసుకోవాలని తిరుపతి తపాలాశాఖ ఎస్ఎస్‌పీ జాఫర్ సాదిక్ అన్నారు. బుధవారం స్థానిక ఇందిరమ్మ కాలనీలో జనంలోకి మనం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో తపాలాసేవలు గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల వద్దకు తీసుకువెళ్లాలన్నారు. పీలేరు, వాల్మీకిపురం సబ్‌డివిజన్ పరిధిలో 3100 కొత్త ఖాతాలు నమోదుచేసినట్లు తెలిపారు. ఇండియన్ పోస్టు పేమెంటు బ్యాంకుకు సంబంధించి ఆర్థిక సంవత్సరంలో 2150ఖాతాలు తెరిచినట్లు తెలిపారు. సుకన్య సమద్ది యోజన పథకం మీ అమ్మాయి బంగారు భవిష్యత్తుకు కొండంత అండ అన్నారు. గ్రామీణ తపాలా జీవిత భీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, తిరుపతి పోస్టల్ డెవలప్‌మెంటు అధికారి, పీలేరు పోస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## కలిసి కట్టుగా పనిచేద్దాం...

మాజీ ఎమ్మెల్యే జీవి.శ్రీనాధరెడ్డి

కేవి.పల్లె, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



మండలంలోని గ్యారంపల్లె, మఠంపల్లె, సీతాకుంటపల్లె, మహల్, రాచపల్లె, తిమ్మాపురం, గాలివారిపల్లె, వడ్లకుంట, జిల్లేళ్లమంద గ్రామాలలో బుధవారం కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డిలు మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా పనిచేద్దాం పార్టీని గెలిపించుకుందామన్నారు. పీలేరు నియోజకవర్గంలో గురువారం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమవుతుందని వచ్చే ఎన్నికల్లో ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలను గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో చిన్న చిన్న విభేదాలు ఉంటే పక్కన పెట్టి అందరూ ఐకమత్యంతో పార్టీ అభివద్దికి కషిచేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, జరిగిన అభివద్దిని ప్రజలకు వివరించాలన్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ వెంకటరమణారెడ్డి, సచివాలయ కన్వీనర్ సతీష్‌రెడ్డి, వైసీపీ నాయకులు శ్రీనివాసులురెడ్డి, రాజన్న పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడు అరెస్టు

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



మండలంలోని వేపుల బైలు గ్రామంలో గత ఆదివారం జంగం పల్లెలో నివాసం ఉన్న బిజ్జ గురవయ్య తన భార్య బిజ్జ అనితపై అనుమానంతో చంపే ప్రయత్నం లో ఒక ఇనుపరాడ్డుతో ఆమె తలపై బలంగా కొట్టడంతో ఆమె రక్తగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయింది. ఆమెను మెరుగైన చికిత్స నిమిత్తం తిరుపతి రూయాసుపత్రికి పంపించడమైంది. అతనిపై హత్యాయత్నం కేసు నమోదు చేయబడినది. ఆకేసులో ముద్దాయి బొజ్జ గురవయ్యను బుధవారం అరెస్టు చేసి రిమాండుకు పంపడమైందని సీఐ మోహన్‌రెడ్డి, ఎస్సై నరసింహుడు తెలిపారు.

## కలికిరి పంచాతీ వైసీపీ కార్యకర్తల సమావేశం

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



గండబోయనివల్లె అతిధిగృహం నందు కలికిరి పంచాయతీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం ఏపీ ఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్ర ఏపీ ఎండీసీ డైరెక్టర్ మాట్లాడుతూ బూతులు వారిగా సభ్యులను నియమించి మన పార్టీ గెలుపుకోసం కషి చేయాలని సూచనలు సలహాలు చేశారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం

బద్వేలు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



పట్టణంలోని గాండ్ల వీధిలో ఉండే శ్రీచైతన్య పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తయారుచేసిన పలు రకాల ప్రయోగాలను ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జయశ్రీ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు తయారుచేసిన అనేక ప్రయోగాలను ప్రదర్శనగా ఏర్పాటు చేసి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కనువిందు కలిగేలా చేశారు. ఒక్కొక్క విద్యార్థి ప్రతిభ ఈ ప్రయోగాల ద్వారా తెలుస్తుందన్నారు. విద్యార్థినీ విద్యార్థులలో పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చనే సంకల్పంతో ముందుకెళ్ళాలని, అప్పుడే ఇలాంటి ప్రయోగాలు ఎన్నో చేసి ఉన్నత శిఖరాలకు చేరగలరన్నారు. వారిలోని ప్రతిభను వెలికి తీసేందుకే ఇలాంటి సైన్స్ దినోత్సవాలలో వారు తయారుచేసిన ప్రయోగాలను ప్రదర్శన చేయించడం, దీని వల్ల తల్లిదండ్రులతో పాటు చూసే ప్రతి ఒక్కరికీ వారి ప్రతిభ కనపడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు శ్రీ చైతన్య పాఠశాలలో విజయవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దళితవాడ తాగునీటి సమస్యను పరిష్కరించాలి : సీపీఐ

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



లక్కిరెడ్డిపల్లె మండలం కాకుళారం గ్రామ పరిధిలోని చిలకపాటి వాండ్లపల్లె దళితులు తాగునీటి సమస్యను పరిష్కరించాలని సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు తెలిపారు. బుధవారం స్థానిక మహిళలతో కలిసి ఖాళీ బిందెలతో నిరసన తెలిఎపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి దళితుల ఓట్లు సీట్లు కావాలి కానీ దళితులకు కనీస సౌకర్యాలు కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తూ వారి సంక్షేమ పథకాలు ఫలాలను రద్దు చేసి వారిని ఆర్థికంగా రాజకీయంగా అనగదొక్కుతూ కుట్ర పన్నుతున్నారన్నారు. ఈ ప్రభుత్వంలో ఏ దళితవాడలో కూడా కనీస సౌకర్యాలు కల్పించలేదన్నారు. ఇందుకు నిదర్శనం చిలకపాటి వాండ్లపల్లిలో ఉన్న బోరులో నీళ్లు రావాలంటే మహిళలు పనులు మానుకొని గంటల తరబడి నిలబడాల్సిందే అన్నారు. ఇప్పటికైనా స్పందించి అన్ని దళితవాడలకు కనీస సౌకర్యాలు అయిన తాగునీరు, సీసీ రోడ్లు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థ, స్మశాన వాటికలు కల్పించాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలి

కడప కార్పొరేషన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:1




నదుల నుంచి యథేచ్ఛ గా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ అరికట్టడంలో జగన్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పాలెం సురేష్‌కుమార్‌రెడ్డి, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు పవన్‌కుమార్, బీజేవై ఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ్ విమర్శించారు. తక్షణమే ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం కడప బీజేపీ కార్యా లయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇసుక విధానం వల్ల సామాన్య ప్రజలకు, భవన నిర్మాణదారులకు ఇబ్బందులు ఏర్పడ్డాయన్నారు. ఈ కారణంగా భవన నిర్మాణ కార్మికులు జీవనోపాధి కోల్పోయి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం 2019లో తీసుకువచ్చిన కొత్త విధానం వల్ల భవన నిర్మాణదారులకు సామాన్య రైతులకు ఇసుక అందక ఇబ్బం దులకు గురయ్యారు. తరువాత 2021లో టెండర్ల పద్ధతిలో ఇసుకను అందిస్తా మని నమ్మబలికారు. ఆ పద్ధతిలో కూడా సామాన్యులకు ఇసుక సరిగా అందించక పోవడంతో పాటు వారి స్వలాభం కోసం ఇతర రాష్ట్రాలకు తరలించడం ద్వారా ప్రకృతి వనరులను తమ ఆదాయ వనరులుగా మలుచుకుం టున్నారని ఆరోపించారు. ప్రస్తుత ఇసుక పద్ధతిపై విచారణ జరపాలని కేంద్రాన్ని కోరారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ ద్వారా విచారణకు ఆదేశించింది. ఈ కమిటీలో భాగమైన కలెక్టర్లు ఇతర అధికారులు విచారణ నామమాత్రంగా జరిపి సమయపాలన చేస్తున్నారని తెలిపారు. ఉమ్మడి కడప జిల్లాలో దాదాపు 25 రీచ్ లలో అనధి కారికంగా ఇసుకను తరలిస్తున్నారని చెప్పారు. వాటిని వెంటనే నిలిపే యాలని బిజెపి డిమాండ్ చేస్తోందన్నారు. కార్యక్రమంలో రవి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## బీజేపీది సంక్షేమ బాట-వైకాపాది మాఫియా బాట

– బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్‌కుమార్

బి.కొత్తకోట, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమం అందిస్తే రాష్ట్రంలో జగన్ పాలనలో ఇసుక, భూ దందా, మైనింగ్, డ్రగ్ మాఫియా అందిస్తున్నట్లు ఎండగట్టారు. బుధవారం ఆయన బి.కొత్తకోట జ్యోతి చౌక్‌లో ఆయన ప్రజాపోరు యాత్ర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ మన రాష్ట్రానికి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించారని వాటిని వైకాపా నాయకులు తమ పథకాలుగా ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో ఇసుక, మైనింగ్ మాఫియా, భూ కబ్జాలు చేస్తూ రాష్ట్రాన్ని అప్పుల ఆంధ్రప్రదేశ్‌గా మార్చారని ఎద్దేవా చేశారు. కేంద్రం ఇస్తున్న ఉచిత బియ్యం పథకం, జల జీవన్ మిషన్, తాగునీరు, సిమెంటు రోడ్లు, ఉచిత ఇళ్ల పథకాలతో ఆదుకుంటున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీ నాయకులను రాష్ట్రం నుంచి ప్రజా ప్రతినిధులుగా ఎన్నుకొని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులను కొత్తకోట బీజేపీ కార్యకర్తలు సన్మానించారు.కార్యక్రమంలో ప్రజాపోరు యాత్ర కన్వీనర్ నానబాల లక్ష్మీకుమార్, రాష్ట్ర నాయకులు గోపాల్‌రెడ్డి, యాత్ర అసెంబ్లీ కన్వీనర్ గోపీ, భారతీయ జనతాపార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## 485 మందికి ఇళ్ల స్థలాలు కేటాయింపు

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



మండలంలో అర్హులైన పేదలందరికి ఇళ్లు కార్యక్రమంలో భాగంగా ఏపీ ఐఐసీ లేఅవుట్‌ల లో మూడు, నాలుగో విడతల లో అర్హులైన లబ్దిదారులకు పారదర్శకంగా ఆన్‌లైన్ ద్వారా ప్లాట్లు కేటాయించినట్లు తహశీల్దారు ఎస్. మహబూబ్‌బాషా తెలిపారు.ఈ ప్లాట్లు కేటాయించిన వారికి నేడు ఎంపీ, ఎమ్మెల్యే చేతుల మీదుగా పట్టాలు పంపినీ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ చాణిక్య, వీఆర్వోలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పోలియో నిర్మూలనకు చేయూతనివ్వండి

డాక్టర్ రమేష్‌రెడ్డి

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః

0–5 సంవత్సరాలలోపు పిల్లలకు నాడీ వ్యవస్థపై తీవ్ర చెడు ప్రభావం చూపి నివారణ లేని అంగవైకల్యం కలిగించే పోలియో వ్యాధి నిర్మూలనకు రెండు పోలియో చుక్కలు తప్పకుండా పిల్లలకు వేయిద్దామని తల్లిదండ్రులకు డాక్టర్ రమేష్‌రెడ్డి సూచించారు. బుధవారం పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ రమేష్‌రెడ్డి పోలియో చుక్కలు వేసే ఆరోగ్య అంగన్‌వాడీ సిబ్బందికి ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జాతీయ పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా మార్చి 3వ తేదీ ఆదివారం పిల్లలందరికి రెండు పోలియో చుక్కలు వేసి వారి నిండు జీవితానికి భరోసా నిద్దాం అని తెలుపుతూ సూచనలు ఇచ్చారు.కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ కొండయ్య, కుసుమ, సీహెచ్ఓలు ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబును కలిసిన యువనేత రితేష్, అభ్యర్థి రోశన్న

బద్వేలు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడును బద్వేలు నియోజకవర్గ యువనేత రితేష్‌రెడ్డి, నియోజకవర్గ అభ్యర్థి బొజ్జారోశన్న మర్యాదపూర్వకంగా కలిశారు. బద్వేలు పార్టీ పరిస్థితిపై యువనేత రితేష్‌తో చర్చించారు. అనంతరం చంద్రబాబు యువనేత రితేష్, అభ్యర్థి రోశన్నకు సూచనలు చేశారు. రితేష్ చేసిన పాదయాత్రపై చంద్రబాబు హర్షం వ్యక్తం చేసినట్లు తెలిపారు. అభ్యర్థి రోశన్న ప్రతి గ్రామంలో పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టి భవిష్యత్ గ్యారంటి పథకాలను ప్రజలలోకితీసుకెళ్లి ప్రజలకు భరోసా ఇచ్చేందుకు చేపట్టిన కార్యక్రమాల పట్ల పూర్తి స్థాయిలో శ్రద్ధ చూపాలన్నార. రానున్న ఎన్నికలలో మరింత ఉత్సాహంగా, గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రితేష్‌రెడ్డికి చంద్రబాబు ఆదేశించినట్లు యువనాయకులుతెలిపారు. ప్రతి మండలం,ప్రతి పంచాయతీలో ప్రచారాన్ని రెట్టింపు ఉత్సాహంతో కొనసాగించాలని ఆదేశించారు. ఈ ఎన్నిక ప్రతిష్టాత్మకంగా తీసుకుని పనిచేయాలని చంద్రబాబు ఇరువురికి సూచించారు.

## రూ.13 లక్షలవ్యయంతో ద్యానమందిరం

నేడు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి చేతుల మీదుగా ద్యానమందిరం ప్రారంభం

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



పట్టణంలోని నెల్లూరు రోడ్డులో వెలసిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో యాదాళ్ల పీరయ్య, బాలపీరయ్య, నాగేశ్వరరావు, యాదాళ్ల క్రిష్ణమూర్తి కుటుంబ సభ్యుల సహకారంతో రూ.13లక్షల వ్యయంతో నిర్మాణం పూర్తి అయిన ద్యాన మందిరాన్ని గురువారం ఆలయ ట్రస్ట్‌బోర్డు చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఈవో శివయ్యల ఆధ్వర్యంలో బి.మఠానికి సమీపంలో వెలసిన అచలానంద స్వామి ఆశ్రమ అధ్యక్షులు శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి చేతుల మీదుగా ఉదయం 9గంటలకు ధ్యానమందిరం ప్రారంభించడం జరుగుతుందని యాదాళ్ల క్రిష్ణమూర్తి, నాగేశ్వర రావులు తెలిపారు. కావున ద్యానమందిర ప్రారంభోత్సవానికి పట్టణంలోని శ్రీవారి భక్తులు పాల్గొని శ్రీశ్రీశ్రీ విరజానంద స్వామి ఆశీస్సులు పొందగలరని తెలిపారు.

## చిట్వేలి-కోడూరు రహదారికి మహర్దశ

– భూమి పూజను జయప్రదం చేద్దాం – కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి

చిట్వేలి, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న చిట్వేలి-కోడూరు రహదారి విస్తరణ పనులకు నేటికి వైసీపీ ప్రభుత్వంలో మహర్దశ కలిగిందని మండల కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన రూ.35కోట్లు వ్యయంతో గురువారం ఉదయం నాగవరం గ్రామంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభిస్తున్నట్లు మండల కన్వీనర్ తెలిపారు. వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ప్రారంభంలోనే ఈ పనిని చేపట్టాలని భావించినప్పటికీ కరోనా తదితర సమస్యల వల్ల ఆలస్యమైందన్నారు. నిధులను మంజూరు చేసిన సీఎంకు, ప్రత్యేక చొరవ చూపిన ఎంపీ మిథున్‌రెడ్డికి, ఎమ్మెల్యే కొరముట్లకు మండల ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలని కన్వీనర్ చెవ్వు శ్రీనివాసులురెడ్డి కోరారు.

## విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



విద్యార్థులు సైన్స్ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఏపీ మోడల్ స్కూలు ప్రిన్సిపల్ కోమటిరెడ్డి శివశంకర్‌రెడ్డి పేర్కొన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని బుధవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో సీవీ రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీవీ రామన్ ఒక పేద కుటుంబంలో జన్మించి ప్రపంచ నోబుల్ బహుమతి అందుకున్న గొప్ప వ్యక్తి అని ఆయన సేవలను కొనియాడారు విద్యార్థులు సైన్స్‌లో మంచి పట్టు పెంచుకొని శాస్త్రజ్ఞులుగా ఎదగాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు నిత్యపూజయ్య, విజయ, సుధాకర్, సుజాత, శ్రీకళ, శ్రీనివాసులు, విజయకుమారి, అరుణకుమారి, సుమీయాఖాటున్, భారతి, రాజేశ్వరి, సుధీర్‌కుమార్, రసూల్, పీడీ సోమశేఖర్ నాయక్, ఉమామహేశ్వరి, చక్రధర్‌రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో సమస్యలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయొచ్చు

– రిటర్నింగ్ అధికారి చంద్రమోహన్

కమలాపురం, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



ఎన్నికల కమిషన్ తయారు చేసిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులుంటే లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని కమలాపురం నియోజకవర్గ ఎన్నికల అధికారి చంద్రమోహన్ తెలిపారు. బుధవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దారు అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ తయారు చేసిన ఓటరు లిస్టులో ఏవైనా తప్పులుంటే తహసీల్దారు కార్యాలయంలో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. ఇంకా చాలా చోట్ల డబుల్ ఎంట్రీ ఓటరు తొలగింపు వంటి సమస్యలు ఎదురవుతున్నాయని వాటిని పరిష్కరిస్తామన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలన్నారు. ఓటరు జాబితాలో సమస్యల పట్ల సంబంధిత బీఎల్‌ఓలకు ఎన్నికల అధికారులకు తెలపవచ్చన్నారు. బీఎల్‌ఓలు ఇంటింటికి వెళ్లి ఓటరు వెరిఫికేషన్ చేశారని ఇంకా కొన్ని చోట్ల డబుల్ ఎంట్రీలు చనిపోయిన వారి పేర్లు, ఓటరు లిస్టులో ఉన్నాయని వాటిని తొలగించాలని రాజకీయ పార్టీ నాయకులు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వాటిని త్వరగా పరిశీలిస్తామని ఆయన తెలిఏపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు ఎన్నికల అధికారులు రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాసీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలి

– జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి

సంబేపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



విజ్ఞాన శాస్త్ర ప్రగతితోనే సమాజాభివృద్ధి జరుగుతుందని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి తెలిపారు. బుధవారం సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మడితాటి నరసింహారెడ్డి, మార్ల ఓబుల్‌రెడ్డిలు మాట్లాడుతూ శాస్త్రవేత్తల ఆవిష్కరణలతోనే నేటి సమాజం సౌకర్యాలను అనుభవిస్తుందన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి విద్యార్థులు శాస్త్రీయ భావాలను పెంపొందించుకొని శాస్త్రవేత్తలుగా ఎదగాలన్నారు. విద్యార్థుల ప్రాజెక్టులను ఆయన సందర్శించారు. సైన్స్ రంగవల్లుల పోటీలు, సైన్స్ నాటికలు, చిత్రలేఖనం, క్విజ్ వంటి పోటీలలో విద్యార్థులు ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. గెలుపొందిన విజేతలకు సర్టిఫికెట్లు, బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు రవి శంకర్, రామయ్య, ఉమాదేవి, రెడ్డిశేఖర్, నబీసాహెబ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్యను పరిష్కరించండి

దువ్వూరు, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



గ్రామాల్లో ఎక్కడైనా మంచినీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సుగుణశ్రీ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లతో వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పలు గ్రామాల్లో ఇప్పటికే మంచి నీటి సమస్య ఉందని ఎక్కడ సమస్య ఉంటే అక్కడ సంబంధించిన బోర్లలో పైపులు వేయడం, ఇతర చర్యలు చేపట్టి నీరు వచ్చేలా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందన్నారు. జగనన్న పాల వెల్లువపై సర్వే నిర్వహించాలన్నారు. రూ.25లక్షలకు సంబంధించిన ఆరోగ్యశ్రీ కార్డులు ప్రభుత్వం మంజూరు చేసిందని వాటిని లబ్ధిదారులకు పంపిణీ చేయాలన్నారు. జగనన్న కాలనీలకు చెందిన రిజిస్ట్రేషన్ కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. ఇంకా మిగిలిన వారికి ఈకేవైసీ చేయించాలన్నారు. గ్రామాల్లో మంచినీటి సమస్య ఉంటే తమ పరిధిలో పరిష్కరించేలా చూడాలని లేనిచో పై అధికారుల దృష్టికి తేవాలన్నారు.కార్యక్రమంలో ఈఓపీఆర్డీ శివప్రసాద్,కార్యదర్శులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిపై పోలీసులు అవగాహన పెంచుకోండి

డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :



సార్వత్రిక ఎన్నికల నియమావళి పాటిస్తూ, నేరాల నియంత్రణకు పోలీసులను సన్నద్ధం చేస్తున్నట్లు మదనపల్లె డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి తెలిపారు. మదనపల్లె సబ్ డివిజన్‌లో బుధవారం దాదాపు రెండువందల మంది హోంగార్డులు, పిసిలు, ఏఎస్‌ఐలు, ఎస్‌ఐలు, సిఐలకు బిటి కళాశాలలో ఎన్నికల నియామవలిపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై డిఎస్‌పి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో నేరాలు జరగకుండా ఎదుర్కోవాలి, సోషల్‌మీడియా, టీవిలలో ఫేక్ వార్తలు ప్రచురితమైతే ఎలా కౌంటర్ ఇవ్వాలి, సమస్యాత్మకమైన ప్రాంతాలను ఎలా గుర్తించాలి, అల్లర్లు గొడవలు జరగకుండా తీసుకోవాలిస్న ముందస్తు జాగ్రత్తలపై వివరించారు.కార్యక్రమంలో సిఐలు వల్లిబాష, యువరాజు, ఎన్.శేఖర్, సద్గురుడు, సూర్యనారాయణ,పోలీస్‌స్టేషన్‌లోని ఎస్‌లు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు వందపడకల ప్రభుత్వాసుపత్రి భవనం ప్రారంభం

ఎంపీ, ఎమ్మెల్యేలచే ప్రారంభం

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



పట్టణంలో రూ.24కోట్లతో నూతనంగా నిర్మించి వంద పడకల ఆసుపత్రి రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి చేతులు మీదుగా ప్రారంభించినసున్నట్లు మండల కన్వీనర్ దండు జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. గురువారం 3.30గంటలకు ఆసుపత్రి ప్రారంభించనున్నారు. పీలేరులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వైద్యవిధాన పరిషత్ కొత్తగా నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని గురువారం రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి, ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిలు ప్రారంభించనున్నారు. రూ.24కోట్ల అంచనాలతో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చే 2020 డిసెంబరు 26న భూమి పూజ చేసి ఆసుపత్రి భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. 8892.35 చదరపు మీటర్ల విస్తీర్ణంతో జిప్లస్ త్రీ భవనాన్ని మూడు సంవత్సరాల తరువాత నిర్మాణ పనులు పూర్తిచేసుకుని గురువారం ప్రారంభానికి సిద్ధమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా పీలేరు వంద పడకల ఆసుపత్రి, వాల్మీకిపురం 50 పడకల ఆసుపత్రి, కలికిరి 50 పడకల ఆసుపత్రి భవనాలను ప్రారంభించాలని భావించారు. నాలుగు గంటలకు ఇళ్ల పట్టాలు పంపిణీ అనంతరం వైసీపీ కార్యాలయంను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## బీసీలకు ద్రోహం చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి ఓటు అడిగే హక్కులేదు

జయహో బీసీ కార్యక్రమంలో తెదేపా జాతీయనేత నల్లారి

పీలేరు, ఫిబ్రవరి 28 ప్రభాతవార్తః



రాయచోటి బీసీలకు అన్ని విధాల మోసం చేసిన జగన్‌మోహన్‌రెడ్డికి వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడిగే హక్కు లేదని తెదేపా జాతీయనేత నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాజంపేట పార్లమెంటు పరిధిలో రాయచోటి పట్టణంలో జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆయనకు పెద్ద ఎత్తున బీసీ నాయకులు గజమాల పూలమాల వేసి శాలువతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్‌మోహన్‌రెడ్డి కేవలం బీసీలను మభ్యపెడుతూ ఎన్నికల ఓట్లు దండుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. చట్ట సభల్లో బీసీలకు స్థానం కల్పించకుండా బీసీలకు సబ్‌ప్లాన్ నిధులు పక్కదారి పట్టించి కూర్చోవడానికి కుర్చీ లేకుండా చేసి తీరని ద్రోహం చేసిన జగన్‌రెడ్డిని గద్దె దిపండానికి బీసీలు సిద్ధంగా ఉన్నారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో బీసీలకు మొండి చెయ్యి చూపించి మోసం చేయడం తప్ప చేసిందేమీ లేదన్నారు. బీసీలకు రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రత్యేక గుర్తింపు ఇచ్చిందని తెదేపా అధికారం లోకి రాగానే బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం కల్పించనున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబును గెలిపించి మరోసారి సీఎం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర బీసీ కార్యదర్శి పురం రామమూర్తి, రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, జనార్ధన్‌గౌడ్, నియోజకవర్గ అధ్యక్షులు వసంతల రాజా, షరీఫ్, ముదుపులవేముల గ్రామం అప్పస్వామి, భాస్కర్, హరి, సురేంద్ర, శ్రీనివాసులు, పెద్దఎత్తున పీలేరు నియోజకవర్గ బీసీ సోదరులు పాల్గొన్నారు.

## కష్టానికి ఫలితం దక్కింది

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు మారుతున్నాయి. గత నెల రోజులుగా ఊరిస్తున్న ఉత్కంఠ భరితమైన తీపి కబురు అందింది. నియోజకవర్గంలోని ప్రజలు పండగ వాతావరణాన్ని సంతరించుకోనేలా హైదరాబాదు కేంద్రంగా గత 20 రోజులుగా చర్చలు జరిపి బుధవారం రాత్రి 8 గంటలకు జాతీయ టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు రైల్వేకోడూరు నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డికి పగ్గాలు ఇచ్చినట్లు తెలిపారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎంపిక పట్ల 5 మండలాల్లో పండగ వాతావరణం నెలకొంది. ఎంతో రోజులుగా ఉత్కంఠ భరితంగా సాగిన ఈ చర్చ నేటికి తెరపడడంతో ముక్కా రూపానందరెడ్డి వర్గీయులు పలువురు టీడీపీ నాయకుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఈసారి జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ విజయకేతనం ఎగురవేసి తమ సత్తా చాటుకుంటామని టీడీపీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో ముక్కా రూపానందరెడ్డి కుటుంబీకులు చేసిన సేవా కార్యక్రమాలు ప్రజల దగ్గరికి రావడం, వారి అభ్యర్థన ఆహ్వానాల మేరకు కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహాయంగా ఆర్థిక భరోసా ఇవ్వడం, అభివృద్ధికి పెద్దపీట వేస్తూ ప్రజల మనసులు దోచుకున్నారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రగతితో సమాజాభివృద్ధి

విద్యార్థులు శాస్త్రీయ ధృక్పదాన్ని పెంపొందించుకోవాలి : ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 28 ప్రభాతవార్త :

విజ్ఞాన శాస్త్ర ప్రగతితో సమాజాభివృద్ధి జరుగుతుందని ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి అన్నారు. సాయి చైతన్య పాఠశాలలో, బుధవారం జాతీయ సైన్స్‌డే సందర్భంగా వేడుకలను పాఠశాల కరస్పాండెంట్ పంగా సౌజన్య లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులు తయారు చేసిన పలు రకాల సైన్స్ ప్రాజెక్టులను కరస్పాండెంట్ పంగా సౌజన్యలక్ష్మి, అకడమిక్ ఇన్‌చార్జి ఈశ్వర్‌రెడ్డి సందర్శించారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్‌బీవీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటసుబ్బారెడ్డి మాట్లాడుతూ భారత కీర్తిని చాటిన సి.వి.రామన్ సేవలు మరువలేనివని అన్నారు. సైన్స్ అనేది ఒకప్పుడు తత్వ శాస్త్రంలో భాగంగా ఉండేదని, కాలక్రమేనా అనేక ప్రత్యేక శాస్త్రాలుగా విభజించబడి సమస్త జీవరాశుల జీవనానికి కారణమైందన్నారు. అనేక మంది శాస్త్రవేత్తలు అనేక విషయాలను కనుగొనడమే గాక మన భారత దేశంలో సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని ప్రపంచ మేధావుల సరసన చేరడం నోబెల్ బహుమతి పొంది భారతరత్న బిరుదు పొందిన ఈ రోజున ఆయన గుర్తుగా నేడు జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవడం మనందరికీ ఎంతో గర్వకారణం అన్నారు. సైన్స్‌లేని జీవితాన్ని మనం ఊహించుకోలేమని విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీయడంలో ఇలాంటి విజ్ఞాన కార్యక్రమాలు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని, పాఠశాల కరస్పాండెంట్ సౌజన్యలక్ష్మి విద్యార్థులను అభినందించారు. అనంతరం విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శనగా ఉంచి అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**సరస్వతీ పాఠశాలలో సైన్స్ డే :**

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో ఉండే సరస్వతీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ కాకా సుబ్రమణ్యం యాదవ్ ఆధ్వర్యంలో సి.వి.రామన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం యాదవ్ మాట్లాడుతూ సి.వి.రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన చంద్రశేఖర వెంకటరామన్ తన పరిశోధనల ఫలితాన్ని ధృవీకరించిన రోజుగా 1987 పిబ్రవరి 28 నుండి జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకోవాలని మన ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానంలో కూడా అభివృద్ధి చేసుకోవడం అనేది విద్యార్థుల ప్రతిభకు నిదర్శనం అన్నారు. మన దేశంలో అనేక మంది శాస్త్రవేత్తలకు జన్మనిచ్చిన దేశం కావున ఆ సాంప్రదాయం కలిగిన దేశంలో మనం జని ్మంచినందుకు ఆ స్థాయికి ఎదిగి మనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు, మన దేశానికి మంచిపేరు తేవాలని విద్యార్థినీ విద్యార్థులకు పలు రకాల సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాల నందు జాతీయ వైజ్ఞానిక దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వైజ్ఞానిక సాధనాలను ప్రదర్శించడం జరిగింది. పురవీధులలోని ప్రజలు సైతం విద్యార్థులు తయారుచేసిన సాధనాలను చూసి ఆశ్చర్యపోయారు.ఉపాధ్యాయులు విద్యార్థులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్ ప్రతాప్‌కుమార్, శివరాంతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్సు దినోత్సవ సంబరాలు

మైదుకూరు పిబ్రవరి 28, ప్రభాతవార్త :



మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రిన్సిపల్ డాక్టం పి.నారాయణరెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నారాయణరెడ్డి మొదట రామన్ చిత్రపటానికి పూలమాలవేసి తదనంతరము సర్ సివి రామన్ ఆవిష్కరించిన ఎఫెక్ట్ గురించి విద్యార్థులకు వివరించారు.అలాగే దైనందిన నిజజీవితంలో రామన్ ఎఫెక్ట్ ఎలా ఉపయోగపడుతుందో వివరించారు.విద్యార్థులకు దేశ అభివృద్ధిలో సైన్సు అండ్ టెక్నాలజీ పాత్ర పైన వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి.కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్ధి దశ నుండే శాస్రీయ దృక్పథం పైన మంచి అవగాహన కలిగి సైన్సుని ఉపయోగకరంగా వినియోగించుకోవాలని తెలియజేశారు.వైస్ ప్రిన్సిపల్ సుభాన్ సాహెబ్ మాట్లాడుతూ విద్యార్థులు సైన్సు పట్ల మక్కువ పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సైన్సు అధ్యాపకులు డాక్టరు నరసింహారావు,అయ్యవారు రెడ్డి,డాక్టరు నవనీశ్వర్ రెడ్డి, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## నేటి విద్యార్థులే రేపటి భావి భారత శాస్త్రవేత్తలు

గాలివీడు, ఫిబ్రవరి 28(ప్రభాతవార్త):



నేటి విద్యార్థులే రేపటి భావి భారత శాస్త్రవేత్తలు అని గాలివీడు ఎంఈఓ-1 పి.నాగరాజు అన్నారు. స్థానిక వెలిగల్లు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో సైన్సు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి రోజూ మన దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి విజ్ఞాన శాస్త్రం దోహదపడుతుందన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ జాతీయ విజ్ఞానశాస్త్ర దినోత్సవం జరుపుకోవడానికి కారకుడైన ప్రముఖ భౌతిక శాస్త్రవేత్త అయిన సర్ సివి రామన్‌ను ఆదర్శ ప్రాయంగా తీసుకొని ప్రతి విశ్యార్థి విజ్ఞాన శాస్త్ర అభివృద్ధికి తద్వారా దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అదే విధంగా 2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇన్‌స్పైర్ కార్యక్రమంలో తమ పాఠశాల నుండి 2 ప్రాజెక్టులు ఎంపికయ్యాయని, ఎంపికైన విద్యార్థులను, వారి ప్రాజెక్టులను అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని వివిధ నమూనాలు తయారు చేయడం జరిగింది. ప్రతి తరగతి నుండి ఎంపికైన మంచి నమూనాలను బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హేమలత, సుబ్రమణ్యం, శరత్‌చంద్ర, కుళాయమ్మ, శ్రీనివాసులు, శైలజ, కళ్యాణి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన మైనార్టీ యువకులు

– పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన రాంప్రసాద్‌రెడ్డి



రాయచోటిటౌన్, ఫిబ్రవరి 28, ప్రభాత వార్త :

రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని టిడిపి అధిష్టానం ఎంపిక చేసినప్పటి నుండి నియోజకవర్గ ప్రజలు, యువకులు మండిపల్లి నాయకత్వాన్ని బలపరిచేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం అధికార వైసిపి నుండి టిడిపి పార్టీలోకి వలసలు మొదలైట్టేనన్నారు. రాయచోటి మున్సిపల్ పరిధిలోని 3,4,5,6,8 వార్డులోని వందలాది ముస్లీం మైనార్టీ యువకులు వైసిపిని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరిని రాయచోటి టిడిపి అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి కండువాలు కప్పి టిడిపి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మండిపల్లి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ తనపై అపార నమ్మకం ఉంచి పార్టీలోకి వచ్చిన వారికి టిడిపి విజయం కోసం పని చేసే ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం కల్పిస్తానని భరోసా ఇస్తున్నాని తెలిపారు. పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ గతంలో వైసిపి నాయకులు ఎన్నికల సమయంలో తమకు వచ్చినప్పటి నుండి యువకులకు ఉపాధి కరువైయిందని, ఉద్యోగ అవకాశాలు లేక యువత నిరుత్సాహంతో ఉన్నామని ఆవేధన వ్యక్తం చేశారు. మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఏ కష్టమొచ్చినా నేనున్నంటూ భరోసా ఇచ్చారని, రానున్న ఎన్నికల్లో యువనేత మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని అఖండ మెజార్టీతో గెలిపించే విధంగా మా కార్యా చరణ ఉంటుందని, పార్టీలో చేరిన యువకులు తెలిపారు.కార్యక్రమంలో సిద్దీఖ్, సాధిక్, ఫయాజ్, మహమ్మద్ రఫీ, ఇంతియాజ్, యాసిన్, నాగరాజ, సుహైల్, అక్బర్ బాషా, సున్నత్, మహమ్మద్‌అలి, అరీఫుల్లా, జిలాన్, సద్దాం,పాల్గొన్నారు.

## సిసిరోడ్డు నిర్మాణానికి భూమిపూజ

మైదుకూరు పిబ్రవరి 28, ప్రభాతవార్త :



మైదుకూరు మునిసిపాలిటీ పరిదిలోని 7వ వార్డు చిలుంగారి వీధిలో సిసి రోడ్డు నిర్మాణానికి బుధవారం భూమి పూజ చేశారు మునిసిపల్ చైర్మెన్ మాచునూరు చంద్ర, ఈ సిసిరోడ్డుకు 6లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూలె భరత్ రెడ్డి వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీరంగనాథుని రథోత్సవం

పులివెందుల, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః



ఆదిరంగం, మధ్యరంగం, అంత్యరంగంగా పిలవబడే మూడు ప్రముఖ రంగనాథస్వామి ఆలయాల్లో ఒకటైన పులివెందుల శ్రీరంగనాథ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి బ్రహ్మరథోత్సవం అత్యంత వైభవంగా ఆలయ కమిటి ఛైర్మన్ చింతకుంట సుధీకర్‌రెడ్డి, ఆలయ ఈవో వెంకట రమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. పట్టణంలోని పూలంగళ్ల సర్కిల్ నుండి పాత గంగిరెడ్డి హాస్పిటల్, జెండామాను వీధి, బంగారంగళ్ల మీదుగా స్వామివారి రథయాత్ర సాగింది. ఆద్యంతం శ్రీరంగనాథస్వామి భజనలు, కీర్తనలతో పురవీధులు మార్మోగాయి. ఆ దేవదేవుని ఆశీస్సుల కొరకు ఉదయం నుండి భక్తులు భారీ సంఖ్యలో బారులుతీరి స్వామివారికి కాయ, కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. మధ్యాహ్నం ను ండి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు మాధవాచారి, అంకాలమ్మ ఆలయ ఛైర్మన్ బ్యాటరీల ప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్‌డే సంబరాలు

వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః



జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేంపల్లెలోని శ్రీచైతన్య హైస్కూల్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. సర్ సి.వి.రామన్‌ను స్మరించుకుంటూ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులు తమ మేథస్సుతో అనేక విధాలైన ప్రాజెక్టులను తయారు చేసుకుని వచ్చి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రాజెక్టును తయారు చేయడంతో పాటు దాని గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు చేతన్‌రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**– పులివెందుల రూరల్ ః** పులివెందులలోని మెటారు వెహికల్ ఇన్‌స్పెక్టరు కార్యాలయం పక్కన ఉన్న శ్రీచైతన్య పాఠశాలలో సైన్స్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రస్తుత కాలంలో సైన్స్, టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానం బాగా అభివృద్ధి చెందిందని ప్రిన్సిపల్ వందన తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి చిన్నప్పటి నుండి సైన్స్ పట్ల ఆసక్తి కలిగి ఉన్నప్పుడే కొత్త కొత్త ఆవిష్కరణలు రూపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితుడైన కడప జోన్ ఏజీఎం రమణయ్య మాట్లాడుతూ శ్రీచైతన్య పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని రంగాలలో విద్యార్థులను తీర్చిదిద్దేలా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయనిప్రశంసించారు. ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శించిన భువన విజయం అనే అష్టావధానం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో అకడమిక్ కోఆర్డినేటరు మురళీదర్, అకడమిక్ డీన్ శివకుమార్, ప్రైమరీ ఇన్‌ఛార్జి హేమలత, ప్రీప్రైమరీ ఇన్‌ఛార్జి అంజనా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వేంపల్లె నారాయణ పాఠశాలలో సైన్స్‌ఫేర్

వేంపల్లె, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త ః



వేంపల్లెలోని నారాయణ పాఠశాలలో ఆ పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సర్ సి.వి.రామన్ పుట్టినరోజు సందర్భంగా సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, టీడీపీ మండల ఇన్‌ఛార్జి రఘునాథరెడ్డి, కన్వీనరు మునిరెడ్డి, తదితరులు హాజరయ్యారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన పలు ప్రదర్శనలను వారు చూశారు. వారిలోని నైపుణ్యతను అభినందించారు. కరస్పాండెంట్ నారాయణరెడ్డి స్థాపించిన నారాయణ పాఠశాల అనతికాలంలోనే అభివృద్ధి చెందడం సంతోషించదగ్గ విషయమని కరస్పాండెంట్‌ను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ వేమా నాగరాజ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల

రైల్వేకోడూరు అర్బన్, ఫిబ్రవరి 28, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యాక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.నాగరాజ నాయుడు అధ్యక్షత వహించి అధ్యక్షో పన్యాసంలో మాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాధాన్యత, రామన్ ప్రభావం ప్రాధా న్యతను వివరించారు.ఈ సంవత్సరం యొక్క ప్రాధాన్యతను ఇన్‌డిజినస్ టెక్నా లజి ఆఫ్ విక్సిత్ భారత్ గుర్చి వివరించారు.కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రమేష్ మాట్లాడుతూ సైన్స్ మన జీవితంలో ఒక భాగం.మానవ మనుగుడకు సైన్స్ ప్రధానమైనది.కళాశాల ఐ క్యు ఏ సి.కో ఆర్డినేటర్ శ్రీ జి.దయానందం విద్యార్థులకు సైన్స్ యొక్క ప్రాధాన్యత తెలిపారు. విద్యార్థులు యస్.నూర్ మహమ్మద్, యస్.సుస్మిత సైన్స్ ఆధునిక ప్రపంచంలో దీని ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.